వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 17, డిసెంబర్ 2024 16 పేజీలు



# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

వివరాలు లోపలి పేజీల్లో..

# యాప్ ద్వారా.. లబ్దిదారుల గుర్తింపు

**ఈ నెలాఖరులోపు దరఖాస్తుల పరిశీలన పూర్తికి చర్యలు**

**నియోజకవర్గానికి 3500 గృహాల కేటాయింపు**





2 లో..

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో

ఎట్టకేలకు ఇందిరమ్మ గృహాల దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేశారు. కొద్దిరోజులుగా ఇందిరమ్మ గృహాల కేటాయింపుపై ప్రభుత్వము దృష్టిసారించింది. ప్రతిపక్ష పార్టీల నాయకులు, దరఖాస్తుదారుల నుండి ఒత్తిడి రావడంతో ఇళ్ల కేటాయింపు తప్పడం లేదు. ఒక్కొక్క నియోజకవర్గానికి ముందుగా 3,500 గృహాలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ప్రజాపాలనలో, ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో గృహాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. రోజురోజుకు దరఖాస్తులు పెరుగుతున్నాయి.

తెల్ల కార్డు కలిగిన వారంతా దరఖాస్తులు చేసుకున్నారు. కొద్దిరోజులుగా గృహాల కోసం ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపిక లో పారదర్శకత పాటించేందుకుగాను ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఇందుకుగాను మొబైల్ యాప్ ను ప్రభుత్వము ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాప్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. సదరు యాప్ లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుల వివరాలను పొందుపరిచేందుకు కార్యదర్శులు సిద్ధమయ్యారు. యాప్ లో అడిగిన వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. నియోజకవర్గానికి 3500 గృహాలు కేటాయించగా గ్రామానికి 25 నుండి 30 వరకు గృహాలు కేటాయించే అవకాశం కనిపిస్తుంది. అర్హులు ఎక్కువమంది ఉన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారంతా దరఖాస్తులు చేసుకోవడంతో మొదటి విడత లో అందరికీ గృహాలు వస్తాయనుకోవటం జరగని పని. దశలవారీగా గృహాలు మంజూరు చేస్తేనే దరఖాస్తుదారులందరికీ న్యాయం జరుగుతుంది. పంచాయతీ కార్యదర్శులు కూడా దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసేందుకు ఆసక్తి చూపటం లేదు. గ్రామాల్లో దరఖాస్తుదారుల నుండి సమస్యలు ఉత్పన్నమయ్యే

# సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సోమవారం కలెక్టర్ పరిశీలించారు.



2 లో..



16వ పేజీలో...

# నిర్దేశిత గడువులోగా బండ్ పనులను పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

16వ పేజీలో...

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడల్లో ఆడాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

-జిల్లా కేంద్రంలో సిఎం కప్ క్రీడలు ప్రారంభం



# యాప్ ద్వారా లబ్ధిదారుల గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి..)

అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందిరమ్మ గృహము మంజూరు కాకపోతే కార్యదర్శులు బాధ్యులుగా చూపించి విమర్శలు గుప్పించే అవకాశం ఉంది. దీంతో కార్యదర్శులు కూడా దరఖాస్తుల పరిశీలనకు యాప్ లో వివరాల నమోదుకు వెనకంజ వేస్తున్నారు. అధికారులు మాత్రం ఈ నెల ఆఖరి వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు సోమవారము అధికారులతో సమావేశం నిర్వహించి ఈ నెలాఖరు నాటికి దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని ఆదేశించారు. వాస్తవాలను యాప్ లో రూపొందించాలన్నారు. తొలి విడతలో స్వంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వము అందించనుంది. మహిళల పేరు మీద ఈ పైకము మంజూరు చేస్తారు. ముందుగా దళితులు, గిరిజనులు, పేదలు, వ్యవసాయ కూలీలు, దివ్యాంగులు, అనాధలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, పారిశుధ్య కార్మికులకు ఇళ్లను కేటాయించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వము మూడు గృహాల ఆకృతులను రూపొందించింది. దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి లబ్ధిదారులను ఎంపిక చేసిన అనంతరము ఇళ్లను మంజూరు చేయనున్నారు. ఈ మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను కూడా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గృహాల కేటాయింపులో ఇందిరమ్మ కమిటీల సభ్యులు కూడా ప్రధాన పాత్ర పోషించనున్నారు. దరఖాస్తుల పరిశీలనలో పంచాయతీ కార్యదర్శులు అంతగా ఆసక్తి చూపకపోయినప్పటికీ కలెక్టర్ల ఆదేశాల మేరకు వివరాలను యాప్ లో నమోదు చేయక తప్పడం లేదు.



# న్యాయ విచారణ కోరుతూ కలెక్టర్‌కు వినతి

**పలిమెల, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల శివారులోని పలు సర్వే నెబర్‌లలో రైతులకు చెందిన 102ఎకరాలను అక్రమంగా దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి రిజిస్ట్రేషన్ చేసిన విషయంలో న్యాయ విచారణ చేపట్టాలని పలిమెల మండల రైతులు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతి పత్రం అందజేశారు. పలిమెల శివారులోని వివిధ సర్వే నెంబర్‌లపై గల భూమిలో గత 50సంవత్సరాల పైనుండి కాస్తులో ఉంటూ భూమిని సాగుచేస్తున్నట్లు తెలిపారు. అలాగే అట్టి భూమిపై పూర్తి హక్కులు కలిగి అనుభవిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలో కొందరు అట్టి సర్వే నెంబర్‌ల భూమిపై కన్నేసి ఎవరికీ తెలియకుండానే సంబంధిత రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై మండల కార్యాలయాల్లో కాకుండా స్వంత ప్రయివేటు అడ్డాల్లో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసుకొని పట్టాలు రాకుండా ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్‌కు తెలిపారు. అట్టి సర్వే నెంబర్లు గల భూమిని మరొకరికి(దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరి)కీ అక్రమ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. కావున ఫిర్యాదులో పేర్కొన్న సదరు సర్వే నెంబర్‌లపై విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని సంబంధిత సర్వేలకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సిఎం కప్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా పావురాలను గాల్లోకి ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. గ్రామస్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గత నెల 27నుండి గ్రామస్థాయిలో సిఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో ఈనెల 16నుండి 20వరకు వివిధ క్రీడా అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు గ్రామస్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదిగే విధంగా తెలంగాణ రాష్ట్రం నుండి క్రీడాకారులను తయారు చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సిఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో సిఎం కప్ పోటీలలో గెలుపొందిన రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. క్రీడల్లో మన కీర్తి ప్రపంచానికి చాటాలని పేర్కొన్నారు. క్రీడలు ఆడడం వల్ల చురుకుదనం ఉంటుందని తద్వారా గెలుపు ఒక మధురమైన అనుభూతి అని, ఓటమితో కృంగి పోకుండా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలని సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..గెలుపు ఓటమితో సంబంధం లేకుండా క్రీడాకారులు ఆటల్లో పాల్గొనాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి చేరుకున్నందుకు క్రీడాకారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. అంతకముందు క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా క్రీడల అధికారి చిర్ర రఘు, డిఈఓ ఎం.రాజేందర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిఘా వర్గాల అప్రమత్తతో తప్పిన ముప్పు

**అలజడిని తిప్పికొట్టిన భద్రతా బలగాలు**

**13 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్న బలగాలు**

**వివరాలు వెల్లడించిన సుక్మా ఎస్పీ కిరణ్ చౌహాన్**



**చర్ల : డిసెంబర్ 16 , ప్రభాతవార్త :**

పోలీసుల మోస్టు వాంటెడ్ మావోయిస్టు హిడ్మా ఇలకాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన నేపద్యంలో అలజడి సృష్టించేందుకు మావోయిస్టులు పన్నాగం పన్నారని మావోల కుట్రను భద్రతా బలగాలు అడ్డుకున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ ఛవాన్ తెలిపారు.సుక్మా జిల్లా చింతల్నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముక్రుం నాలా 13 మంది మావోయిస్టు లను సిఆర్పీఎఫ్ జవాన్లు అదుపులోకి తీసుకున్నారని పెద్దఎత్తున పేలుడు పదార్థాలు బూబిట్రుప్ లను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.భద్రతా బలగాల అప్రమత్తతతో ప్రమాధం తప్పిందన్నారు.హోం మంత్రి పర్యటనలో పెద్దఎత్తున బలగాలను మోహరించడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పర్యటన విజయవంతం అయ్యిందని అన్నారు.

# పచ్చనిచెట్లతో ఆరోగ్యం

**- ప్రతిఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలి**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16 ః**



పచ్చనిచెట్లతోనే ఆరోగ్యమని, మనల్ని కాలుష్యం నుంచి కాపాడుతూ స్వచ్ఛమైన ప్రాణవాయువునిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తున్నాయని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఇచ్చిన ఆదేశాలమేరకు అన్ని మైన్లు, డిపార్టుమెంట్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. హరితవికాసానికి ఎంతపాటుపడితే భవిష్యత్ తరాలకు అంతమేలు జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏఎస్వో వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్‌రాజ్, సర్వే అధికారి సర్వర్‌నబీ, రాయనర్సు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకువాలకు రండి

**-రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు భద్రాద్రి దేవస్థానం ఈవో ఆహ్వానం**

**-మంత్రి కొండా సురేఖ, ఎండోమెంట్ ఉన్నతాధికారుల చేతులమీదుగా వాల్‌పోస్టర్ విడుదల**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకు రండి అంటూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు దేవస్థాన కార్యనిర్వహణా ధికారి(ఈవో) ఎల్.రమాదేవి సోమవారం మంత్రి అధికారిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రం అందించారు. ముందుగా భద్రాద్రి దేవస్థాన అర్చకులు వేదాశీర్వచనం అందజేసి శాలువాతో సత్కరించగా, ఈవో శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదం, మెమెంటోను బహూకరించారు. ఈ సందర్భంగా వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లు, ఇన్విటేషన్ కార్డులను మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ రామయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ శ్రీధర్‌ల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి దేవస్థాన అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే సారయ్య హత్య..!

**-5గుంటల భూమినే హత్యకు దారితీసింది...**

**-దేవరాంపల్లి హత్య కేసులో నిందితుల అరెస్ట్**

**-వివరాలు వెల్లడించిన డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**

**-కేసు చేధించిన పోలీసు అధికారులను అభినందించిన డిఎస్పీ**



*కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

ఈనెల 14 శనివారం దేవరాంపల్లిలో పట్టపగలే మారుపాక సారయ్య అనే వ్యక్తి హత్యకు గురికాగా అందుకు సంబంధించిన నిందితులైన మారుపాక సమ్మయ్య, మారుపాక అంజి, మారుపాక లక్ష్మీ, మారుపాక స్వప్న, మరొకరు మైనర్‌నుకాటారం పోలీసులు పట్టుకొని విచారణ చేపట్టి అరెస్ట్ చేసినట్లు కాటారం డిఎస్పీ గద్దం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను డిఎస్పీ సోమవారం కాటారం పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించి వెల్లడించారు. సారయ్య పెద్ద కుమారుడు మారుపాక శ్రీరామ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు సంబంధించిన వివరాలను సేకరించినట్లు తెలిపారు. అదేవిధంగా క్లూస్ టీం రాజ్‌కుమార్, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫింగర్ ప్రింట్ బూరో, భూపాలపల్లి డాగ్ స్క్వార్డ్ తిరుపతి సంఘటన స్థలాన్ని పరిశీలించి హత్యకు ఉపయోగించిన వస్తువులను అదేవిధంగా ఐదుగురు నిందితులను కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై అభినవ్ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. మృతుడు సారయ్య కుటుంబానికి అతని పాలివారైన నిందితులకు మధ్య గత కొద్ది రోజులుగా భూవివాదం ఉందని పేర్కొన్నారు. తండ్రి సంపాదించిన భూమి సమానంగా పంచుకోగా మారుపాక సమ్మయ్య నుండి 2గుంటలు, మారుపాక లక్ష్మీ నుండి 3గుంటల భూమిని మొత్తం 5గుంటల భూమి ఇస్తాం అని గత ఫిబ్రవరి నెలలో గ్రామ పెద్దల సమక్షంలో నిందితులు అంగీకరించి మృతునికి ఇవ్వలేదని తెలిపారు. 5గుంటల భూమి విషయమై ఇరువురి కుటుంబాల మధ్య గ్రామ పెద్దల సమక్షంలో ఈనెల 14శనివారం దేవరాంపల్లిలో పంచాయతీ జరిగిందని తెలిపారు. కానీ పంచాయతీలో భూమిని ఇవ్వడానికి నిందితులు అంగీకరించలేదన్నారు. దాన్ని మనసులో పెట్టుకొని నిందితులు పథకం ప్రకారం మృతుడి కుటుంబ సభ్యులను చంపాలనే ఉద్దేశ్యంతో కారంపొడి, ఇనుప సుత్తి, ఇనుప పైపు మరియు గొడ్డలితో మృతుడు సారయ్య మెడ, తలపై విచక్షణ రహితంగా దాడి చేసి హత మార్చినట్లు తెలిపారు. మృతుడు పెద్ద కుమారుడు, ఫిర్యాది శ్రీరామ్‌పై కూడా దాడి చేయగా అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. వెంటనే అక్కడి చుట్టపక్కల వారు రావడంతో నిందితులు పరారైనట్లు తెలిపారు. వెంటనే అది చూసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కొన ఊపిరితో రక్తపు మడుగులో పడి ఉన్న మృతుడిని మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్ చూసి చనిపోయినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. ఇట్టి కేసును చేధించిన కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, సిబ్బంది కె.వెంకటేషం, టి.హరికుమార్, ఈ.లవన్, ఎం.లక్ష్మీరాజు, వి.ప్రసాద్, టి.తిరుపతి, కె.రఘు, ఎస్.జంపన్నలను డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అభినందించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..భూవివాదాలు, వ్యక్తిగత వివాదాలు ఉన్నవారు వాటిని సామరస్యంగా గానీ, కోర్టులో గానీ, పోలీస్ స్టేషన్‌లో గానీ పరిష్కరించుకోవాలే గానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని నేరాలకు పాల్పడితే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అర్హులందరికి ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

*గార్ల, డిసెంబర్16 ప్రభాతవార్త:*



అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం(టిజిఎస్) జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతు సోమవారం సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మండల అధికారుల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్నందున ఇండ్ల సర్వేతో పాటు రేషన్ కార్డులు లేని నిరుపేదలను కూడ సర్వే నిర్వహించి అర్హులందరికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను, అర్హులైన వారికి కొత్తరేషన్ కార్డులు, కొత్తపింఛన్లు, రైతుబంధు,లను వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల నాయకులు లకావత్ శ్రీను, రున్నాల్ వీరన్న, రేషన్‌కార్డులు లేని బాధితులు వీరన్న, లక్ష్మణ్, తదితరులున్నారు.

## గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*గార్ల, డిసెంబర్16 ప్రభాతవార్త:*



గొల్లకురుమలకు 2లక్షల రూపాయల నగదును అధికారంలోకి రాగానే బదిలి చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గొర్రెలు, మేకల పెంపకదార్ల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోపాలపురం గ్రామంలో సొసైటి అధ్యక్షులు వడ్డేపూడి మల్లయ్య అధ్యక్షతన జరిగిన గొల్లకురుమల హక్కుల సాధనకై ఛలో హైదరాబాద్ ధర్నా కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిందని ప్రభుత్వం సంబురాలు చేసుకుంటుందని, గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను, సమస్యల పరిష్కారం ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉందన్నారు. పశువైద్య కేంద్రాలలో నామమాత్రంగానే మందులు ఉన్నాయని, పూర్తిస్థాయిలో మూగజీవాలనకు మందులు ఉండాలని, ప్రతిగ్రామంలో పశువైద్యశాల ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ కల్పించాలని, 50యేండ్లు దాటిన గొల్లకురుమలకు 5వేలు పింఛన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన యెడలా 10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కొత్తజిల్లాల ప్రాతిపదికన జిల్లా యూనియన్లు విభజించి సొసైటిలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. హక్కుల,, సమస్యల సాధనకై ఈనెల19న ఇందిరా పార్కు ముందు నిర్వహించతలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవిందు, జడశ్రీను, చార్లవెంకన్న, గ్రామపెద్ద గొల్ల ఎర్రబోయిన ఉపేందర్‌రావు, గోసువెంకటనర్సు, జవ్వశ్రీను, పొదిలి చిన్న నాగయ్య, పొదిలి మల్లయ్య, నాగరాజు, వెంకటేష్, తదితరులున్నారు.

## శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో 41పర్యాయములు హన్‌మాన్ చాలీసా

*గార్ల, డిసెంబర్16 ప్రభాతవార్త:*

జిల్లాలోనే చరిత్రప్రసిద్ది గాంచిన మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో భక్తభజన మండలి, భక్తులతో కలిసి 41పర్యాయములు హన్‌మాన్ చాలీసా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఆలయ వంశపారంపర్య అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు ఆలయంలో అమ్మవారికి, స్వామివారికి వేదమంత్రోత్సరణాలతో అభిషేకాలు నిర్వహించి, పట్టువస్త్రాలు, పసుపుకుంకుమలు, పూలు, సమర్పించి పూలమాలలుతో ఘనంగా అలంకరించి భక్తుల గోత్రనామములతో పూజాది కార్యక్రమములతో మొదట్టి పాశురాన్ని అర్చకులు పాడినారు. ఈసందర్బంగా మేజర్ గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పద్మావతి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించి భక్తజన భజనమండలి పాండురంగారావు, తో కలిసి నిష్టగా 41పర్యాయములు హన్‌మాన్‌చాలీసా నిర్వహించి భక్తులకు అరటిపండ్లు పంచిపెట్టారు. ఈసందర్బంగా అర్చకులు లక్ష్మీనారాయణ చారీలు మాట్లాడుతు తెల్లవారు జాము గం.4:52ల నుండియే ధనుర్మాసం ప్రారంభమైందని, ఉదయం గం.8,30లకు ఆలయంలో హన్‌మాన్‌చాలీసా 41పర్యాయములు, మెదటి పాశుర విన్నపము, భక్తులకు తీర్ధప్రసాదం వినియోగం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తజన భజనమండలి జక్కుల పాండురంగారావు, భజనమండలి సభ్యులు, భక్తులు, తదితరులున్నారు.



## గొర్రెల పెంపకందారులకు జిల్లా పశు వైద్యాధికారి భరోసా

*కాళేశ్వరం, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కన్నెపల్లి గ్రామ బాధిత గొర్రెల పెంపకందారులకు జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కుమార స్వామి భరోసా కల్పించారు. కన్నెపల్లి గ్రామంలో వరి ధాన్యాలు, వరి కంకులను అధికంగా వినియోగించడంతో ఐదుగురు గొర్రెల కాపరులకు చెందిన 32గొర్రెలు విషాదకరంగా మృతి చెందాయని తెలిపారు. ఇట్టి సంఘటన శుక్రవారం జరిగినట్లు తెలిపారు. తక్షణమే జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమార స్వామి స్పందించి నష్ట నివారణ చర్యలను చేపట్టారు. గొర్రెల కాపరుల వివరాల మేరకు ఈనెల 11న దాదాపు 400గొర్రెల మంద మేతకు వెళ్లడంతో సమస్య మొదలైందని, కన్నెపల్లి గ్రామంలోని జాడి రాజన్న, బూర్తి పెద్ద పోచన్న, ఇతర రైతుల పొలాల్లో, కాపరులు మధ్యాహ్నం భోజనం చేస్తుండగా 100కు పైగా గొర్రెలు అకారణంగా వరి ధాన్యాలు, వరి కంకులు తినేసినట్లు తెలిపారు. 12న మంద వేరే పచ్చిక బయళ్లలో మేపుతూనే ఉండగా సాయంత్రం ఇంటికి తిరిగి ఆరోగ్యంగా కనిపించినట్లు తెలిపారు. కాగా అర్ధరాత్రి వాటి పరిస్థితి విషమించినట్లు తెలిపారు. 13న సుమారు ఉదయం 10గంటలకు గ్రామ పంచాయతీ కార్యదర్శి, బాధిత గొర్రెల కాపరులతో కలిసి, స్థానిక పశు వైద్యాధికారులకు పరిస్థితిని తెలిపినట్లు పేర్కొన్నారు. మహదేవపూర్‌లోని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.రాజబాబు వెంటనే పశుసంవర్ధక శాఖకు చెందిన ముగ్గురు సిబ్బందితో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. దాదాపు బాధిత గొర్రెలకు అత్యవసర చికిత్స అందించి వాటి పరిస్థితిని విజయవంతంగా స్థిరీకరించి తదుపరి నష్టాలను నివారించారు. సోమవారం కన్నెపల్లి గ్రామంలో సందర్శించిన జిల్లా పశై వైద్యాధికారి బాధిత గొర్రె కాపరులను ఓదార్చారు. మహదేవపూర్ మండల పశు వైద్యాధికారి తగు సూచనలు ఇస్తూ గొర్రెలకు చికిత్స జరుగుతున్న విధానాన్ని నిశితంగా పరిశీలించారు. పశుసంవర్ధక సంచాలకులకు మండల పశు వైద్యాధికారి ద్వారా ప్రాథమిక నివేదిక అనంతరం బాధిత గొర్రెల కాపరులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఆర్థిక సహాయం కోసం తగిన ప్రతిపాదనను ఉన్నత అధికారులకు సమర్పిస్తామని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మహదేవపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

మహదేవపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ విద్యుత్ వినియోగదారులకు నేడు 11కేవి ఐడిసి లైను మరమ్మతుల దృష్ట్యా మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.




## వీధి కుక్క దాడిలో అంగన్వాడీ ఆయాకు గాయాలు

*కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దంతాలపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయామ్మ దుర్గమ్మను సోమవారం వీధి కుక్క దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈసంఘటనలో దుర్గమ్మ కాలుకు వీధి కుక్క పలు చోట్ల కాటు వేసింది. ఇప్పటికే చాలా మందిని ఇదే వీధి కుక్క కరిచినట్లు స్థానికులు తెలుపుతున్నారు. కాగా ఈనెల 6న చిదినేపల్లి గ్రామానికి చెందిన మంతెన శేఖర్ కూతురు లాస్యశ్రీ తలపై కరిచింది. ఇప్పటికైన అధికారులు స్పందించి గ్రామంలో పలువురిపై కరుస్తున్న వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టి ప్రజలను కుక్కకాటు భారి నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థులకు ప్యాడ్‌ల పంపిణీ

*కాళేశ్వరం డిసెంబర్ 16 ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సుమారు 232 పరీక్ష ప్యాడ్ లు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వారి కుమారుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు జగదీశ్వర్ సోమవారం అందజేశారు ఈ సందర్భంగా కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తన తల్లి పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందచేయడం అభినందనియమని అన్నారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తు లో తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, గిరిజన పాఠశాల ఇంచార్జ్ పి సునీత, సరిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

*కాళేశ్వరం డిసెంబర్ 16 ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాచెర్ల సారయ్య 57 హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో సోమవారం చికిత్స పొందుతు మృతి చెందారు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆయన చికిత్స కోసం ఇటీవలే నిమ్స్ లో చేరారు గతం లో సారయ్య పలు పదవుల్లో పని చేశారు అతని మృతి పట్ల స్థానిక ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు .

## ఎల్‌పిజి డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాత వార్త*



ఎల్ పి జి డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షులుగా కంకటి రాజవీరు, ప్రధాన కార్యదర్శిగా పల్లేరు దామోదర్, ఉపాధ్యక్షులుగా కే వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా బి శ్రీనివాస్, కోశాధికారిగా ఎస్ లక్ష్మీపతి, కార్యవర్గ సభ్యులుగా శ్రీలత రాణి, దేవరాజ్, సాయి రెడ్డి, సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రజలందరూ సుఖశాంతులతో పరిఢవిల్లాలి

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**-మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న పుట్ట మధూకర్**

*మహాదేవపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



ప్రజలందరూ సుఖశాంతులతో పరిఢవిల్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగులూర్‌లో మల్లిఖార్జున స్వామి బోనాల జాతరలో సోమవారం పుట్ట మధూకర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా మల్లిఖార్జున స్వామికి బోనాన్ని సమర్పించుకొని పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ పుట్ట మధును శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మంథని నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రావణ్, చీమల వంశీ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ తోడ్పాటు

**-బేస్ బాల్ ఛైర్మన్ మంచిక నరసింహ రామయ్య**

**-రాష్ట్ర స్థాయి బేస్ బాల్ జట్టుకు పలువురు ఎంపిక**

*కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



క్రీడలను అభివృద్ధి చేయడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్-2024 కార్యక్రమంలో భాగంగా ఈనెల 18నుండి 21వ తేదీ వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న సీనియర్ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ సిఎం కప్పు పోటీలకు పాల్గొంటున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా జట్టు ఎంపికలు సోమవారం కాటారం మండలంలోని మేడిపల్లిలో గల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించినట్లు బేస్ బాల్ అసోసియేషన్ ఛైర్మన్ మంచిక నరసింహ రామయ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన హెడ్‌మిస్ సత్యా శివలక్ష్మి సెలక్షన్ కార్యక్రమాన్ని బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. సుమారు 200మందికి పైగా జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న క్రీడాకారులకి సెలక్షన్ కమిటీ పూర్ణిమ, వీరన్న, ఈరగోని రాజు బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన జట్టును సెలక్షన్స్ ప్రకటించారు. బేస్ బాల్ మహిళా జట్టుకు ఎంపికైన వారు అనూష(కెప్టెన్). ఐశ్వర్య, సుచరిత, నాగలక్ష్మి, పావని, జ్యోత్స్నశ్రీ, అక్షిత, శ్రీలేఖ, సంజన, అంజలి, ప్రణిత, సాయి కీర్తన, కళ్యాణి, రిత్విక, ప్రణవి, శ్వేత, అపర్ణ, కావ్యలు అదేవిధంగా బేస్ బాల్ పురుషుల జట్టుకు ఎంపికైన వారు ఆయన్ష్(కెప్టెన్), రాజు, మనోజ్, రాహుల్, సమీర్, ప్రశాంత్, వినయ్, అక్షయ్, శ్యామ్, రాజకర్, అభిరాం, కార్తీక్, అక్షిత్ కుమార్, హుస్సేన్, అనీష్, శివరాజ్, సాయి వెంకట వర్షిత్, మణికంఠలు ఉన్నారు. కాగా జట్టు కోచ్ శైలజ, పూర్ణిమ, మేనేజర్‌గా తిరుపతి, రాజు వ్యవహరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి స్కూల్ అసోసియేషన్ కార్యదర్శి అభినవ వినయ్, జాయింట్ సెక్రటరీ తిరుపతి, స్కూల్ సిబ్బంది తదితరులు హాజరైనట్లు బేస్ బాల్ అసోసియేషన్ ఛైర్మన్ మంచిక నరసింహ రామయ్య తెలిపారు.

# సమాజ సేవలో నిరంతరం పాల్గొంటా

**-రేగులగూడెం మాజీ సర్పంచ్ నవీన్ రావు**

**-లైఫ్ టైం నేషనల్ అవార్డు అందుకున్న నవీన్ రావు**

*కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దేవరాంపల్లికి చెందిన మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్‌రావు 2024సంవత్సరంకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ నేషనల్ అవార్డును ఈనెల 15న న్యూఢిల్లీలోని ఆంధ్ర ఆడిటోరియంలో అందుకున్నట్లు సోమవారం తెలిపారు. బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ(బిఎస్‌ఏ) నేషనల్ ఛైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రహ్మనియన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు నవీన్ రావు తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఢిల్లీ క్యాబినేట్ మినిష్టర్ ముకేష్ కుమార్ ఆహ్లావత్, ముఖ్య అతిథులుగా ఢిల్లీ కరోల్ బాగ్ ఎమ్మెల్యే విశేష్ రవి, కాన్షిరాం సోదరి, కాన్షిరాం ఫౌండేషన్ ఛైర్‌ఫర్సన్ బిబి స్వర్ణ కౌర్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంధ సంస్థలకు అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. ఇండియాలోని 27రాష్ట్రాల నుండి సుమారుగా 1000మంది డెలిగేట్స్ ఈకాన్ఫరెన్స్‌కి హజరైనట్లు తెలిపారు. అవార్డు అందజేసిన వారిలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మనవిర్సింగ్ పర్చా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం.గౌతమ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటి ఐలయ్య, వివిధ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం అవార్డు అందుకున్న అయిలినేని నవీన్ రావు మాట్లాడుతూ..లైఫ్ టెం అచీవ్‌మెంట్ నేషనల్ అవార్డు అందుకున్నందుకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణకి ధన్యవాదాలు తెలియజేశారు. సమాజ సేవ కార్యక్రమంలో భాగంగా నిరంతరం పాల్గొని, బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేస్తానని, వారిని అన్ని విధాలుగా వారి హక్కుల కోసం పోరాడుతానని, వారికి ఎల్లవేళలా సహాయం ఉంటుందని అన్నారు.

# భక్తులకు మామిడి మొక్కలు పంపిణీ

*కాళేశ్వరం డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మామిడి మొక్కలు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ దర్శనం కోసం వచ్చి పోయే భక్తులు అడవికి నిప్పు పెట్టవద్దని కోరారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో ఆర్ రవి, ఎఫ్ఎస్ఓ ఎమ్ ఆనంద్, ఏ తిరుపతి, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ఎంసిపిఐ(యు)**

**హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి**

*డిసెంబర్ 16 ప్రభాతవార్త సుబేదారి*

:16122024 సోమవారం రోజున భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఐక్య), అఖిల భారత కార్మిక సంఘాల కేంద్ర రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, ఏఐసిటియు జిల్లా కన్వీనర్ మొగిలి శ్రీనివాసరావు గారు హాజరై మాట్లాడుతూ...... కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు దాసోహం అంటున్నది, అందులో భాగంగానే ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తూ కార్మికుల సంఖ్యను దిన దినం తగ్గించడం వల్ల లక్షలాదిమంది సంఘటిత కార్మిక వర్గం అసంఘటిత రంగంలోకి నెట్టి వేయబడుతున్నారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి పెట్టుబడిదారీ కార్పొరేట్లకు, రెడ్ కార్పెట్ పరిచిన్ది కేంద్ర ప్రభుత్వం. మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వ రంగ పరిశ్రమల స్థాపన లేదు. మీరైనా ప్రభుత్వ రంగంలో పరిశ్రమల స్థాపించాలనే కోరుతున్నాము. అదేవిధంగా దేశంలో రాష్ట్రంలో అసంఘటిత కార్మిక వర్గం కోట్లాదిమంది ఉన్నారు. వారి శ్రమకు తగిన వేతనాలు, సంక్షేమం లేదు. తక్షణమే



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, 44 కార్మిక చట్టాలను పునర్దరించి నాలుకోడులను రద్దు చేయాలి. ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను స్థాపించాలి. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి, కనీస వేతనాలను నెలకు 36 వేలు ఇచ్చి చట్టాన్ని అమలు చేయాలి. అదేవిధంగా అసంఘటిత కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అన్ని రకాల పనులు చేసే కార్మికులకు కార్మిక చట్టాలను వర్తింప చేయాలని మరియు వివిధ రంగాలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు 50 సంవత్సరాలు నిండగానే నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా ధాన్యం కొనుగోలు లో ఉపయోగిస్తున్న 50 కేజీల ప్లాస్టిక్ సంచులనూ నిషేధించి వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న కార్మిక సంఘంలో ఒకరికి డైరెక్టర్ పదవి ఇవ్వాలి, ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, నీల రవీందర్, కర్ర రాజిరెడ్డి ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు మంద భద్రయ్య, ఏఐసిటియు జిల్లా నాయకులు సంపత్, ఇందు, మట్టెడ మొగిలి, అనిల్, పార్టీ సభ్యులు గోనెల గోపాల్, జ్యోతి, రమేష్, నరేష్, అశోక్ పాల్గొన్నారు.




### ఏకే నాయక్ తండా లో మరణించిన కుటుంబానికి మండల పార్టీ అధ్యక్షుడు పరామర్శ

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 16*



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఈ రోజు రాయపర్తి మండలం,ఏకే తండా గ్రామానికి చెందిన,కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు బాధ్యా నాయక్ గారి అన్న కూతురు గత కొద్ది రోజుల క్రితం మరణించగా,ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మరియు మండల నాయకులు : నరేందర్ రావు,తీగల సాయిలు,మల్యాల నరసింహమూర్తి, పీరని ప్రవీణ్,హలవత్ ప్రవీణ్,సోమ.

# మధ్యాహ్న భోజన కార్మికుల కలెక్టరేట్ 48 గంటల ధర్న

*డిసెంబర్ 16, ప్రభాతవార్త సుబేదారి*



:మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం,గుడ్ల బిల్లులో వెంటనే విడుదల చేయాలని ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమానికి తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సిఐటియు పిలుపుమేరకు ధర్నా కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఎదుట సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది హన్మకొండ కలెక్టరేట్ మెయిన్ గేటుకు అడ్డంగా ఉండి ధర్నా చేశారు. 48 వరకు చేయరాదని కార్మికులతో వాగ్వాదం చేయడంతో లోపలికి వెళ్లడం కోసం ప్రయత్నం చేసిన వారిని పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి వాహనాలలో సుబేదారి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.. ఇప్పటివరకు ఉన్న పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు కాంగ్రెస్ ఎన్నికల ముందు కార్మికులకి పదివేల రూపాయలు నెలకు ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన అమలు చేయలేదని తక్షణమే హామీని అమలు చేయాలని వారు కోరారు పెరిగిన ధరలు అనుగుణంగా పిల్లలకి ఇచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదని కార్మికుల జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా నెల తరబడి పెండింగ్లో ఉన్నాయి కార్మికులకు ఇచ్చే వేతనం తక్కువ అది కూడా రాకపోవడంతో కార్మికులు ఇబ్బ ందులు పడుతున్నారు ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత మెనుకే సరిపోవడం లేదు మెనూ చార్జీలు పెంచాలని కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికుల వ్యక్తిగత ఖాతాలోని వెయ్యాలి వారానికి మూడు కోడిగుడ్లు పెట్టాలని రాగిజావ పోయాలని వదులు చేస్తున్నారు గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ రెండు గుడ్లకే సరిపోతుంది మూడో కోడి గుడ్డు పెట్టాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తుందని ఎలా సాధ్యమవుతుందని వారు ప్రశ్నించారు కార్మికులకు అదనపు పని అదనపు వేతనం ఇయ్యాలి. రాష్ట్రమంతా గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సబ్సిడీ 500 కే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టింది మధ్యాహ్నం భోజనం పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ ని ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుకుంటున్నాను కావున తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ మెనూ పేస్టులో ప్రకటించిన పదివేలు వెంటనే అమలు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి.సమ్మక్క సరిత జి.శాంత పర్వీన్ కవిత ప్రేమలత సంధ్య లక్ష్మి జి.సక్కుబాయి రాధా శ్రీలత కొమరమ్మ రేణుక మంజుల కవిత లతోపాటు కార్మికులు పాల్గొన్నారు

### మారేపల్లి శేఖర్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ మాత్రమే

*డిసెంబర్ 16, ప్రభాతవార్త బాలసముద్రం :*

మారెపల్లి శేఖర్ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్కు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మాత్రమేనని, వరంగల్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఇన్చార్జి అంటూ పూర్వ రీజినల్ కమిటీ చేసిన ఆరోపణలో వాస్తవం లేదని వరంగల్ రీజియన్ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు జి దేవేందర్ కె నాగయ్య లు ఒక ప్రకటనలో ఖండించారు. వరంగల్ రీజియన్ కు మా నూతన కమిటీ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు మా పనిలో ఎక్కడా కూడా శేఖర్ గారు అజమాయిషి చలాయించుటలేదు. ఈరోజు పత్రికలో వచ్చిన వార్త వరంగల్ రీజియన్కు మారెపల్లి శేఖర్ ఇంచార్జ్ అని, ఈ రీజియన్ లో ఎవరిని లెక్కచేయటలేదని వచ్చిన వార్త ఆ వాస్తవం, ఆయన మా విషయంలో ఎక్కడా కూడా జోక్యం చేసుకోవడం గానీ ఇబ్బంది కలగజేయుటగాని జరుగుటలేదు అని అన్నారు. ఈ రోజు వార్త పత్రిక లో వచ్చిన వార్తను ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వరంగల్ రీజియన్ కమిటీ తరపున ఖండిస్తున్నాము అని వరంగల్ రీజియన్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి కె నాగయ్య, రీజినల్ అధ్యక్షుడు జి దేవేందర్ లు ఒక ప్రకటనలో ఖండించారు.

### సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కావ్య చిత్రపటాలకు పాలాభిషేకం

*వేలేరు డిసెంబర్ 16 ప్రభాతవార్త*



ఈరోజు వేలేరు మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించడం జరిగింది వేలేర్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి దేవాదుల సృష్టికర్త అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరి ఒక కోటి 50 లక్షలు మంజూరు చేయడం జరిగింది త్వరలోనే టెండర్ ద్వారా పనులు చేపడతామని హర్షం వ్యక్తం చేసినారు. మండలంలోని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు అండర్ డ్రైనేజీ నిర్మాణానికి, స్కూల్ పురాహరి గోడ నిర్మాణం పై కూడా ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకుపోవడం జరిగింది త్వరలోనే మనం చేపడతామని నీరు అందించే విధంగా కృషి చేస్తాం అని నాయకులు తెలియజేశారు ప్రజలకు ప్రభుత్వ పథకాల విషయంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎలాంటి కమిషన్లను ఎవరైనా అడిగినట్లు తెలియపరిస్తే పెద్దల దృష్టికి తీసుకు వెళ్తాం కాంగ్రెస్ ప్రభుత్వం నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరు గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రు సంపత్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగుల రణధీర్ రెడ్డి జిల్లా నాయకులు పెండింటి తిరుపతిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జోడుముంతల సంపత్, అమర్ సింగ్ యూత్ అధ్యక్షులు భరత్ పవిత్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

### టీపీసీసీ కార్యదర్శి దెబ్బెట రమేష్ గారికి ఢిల్లీలో జాతీయస్థాయి మహాత్మ జ్యోతిరావు బాపులే అవార్డు

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 16*

బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జాతీయ మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జాతీయ అవార్డులు పొందిన గ్రహీతలు తెలంగాణ ప్రాదేశిక కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి దబ్బెట్ట రమేష్ అన్న గతంలో అంబేద్కర్ జాతీయ అవార్డు, దళిత రత్న, పొందిన తన చిన్నతనములోనే దళిత ప్రజా సంఘాల్లో వివిధ స్థాయిలో పనిచేసి ప్రతి సమస్య తన సమస్యగా పరిష్కారం కోసం కృషి చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ సమస్యలపై అన్న అని పోతే వెంటనే స్పందించి ఆ సమస్య పైన సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యను వెంటనే పరిష్కారానికి కృషి చేస్తూ నేడు ఢిల్లీలో టిపిసిసి కార్యదర్శి దబ్బెట రమేష్ అన్న జాతీయ స్థాయిలో మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు ను పొందారు. సందర్భంగా రమేష్ అన్న మాట్లాడుతూ నా పైన నమ్మకం తో బహుజన సాహిత్య అకాడమీ వారు నాకు మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డుని అందజేయడంతో నాపై బాధ్యత ఎక్కువగా పెరిగిందని నిరంతరం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం వారి సమస్య పైన ఎంతటి సమస్యనైనా పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమస్యను పరిష్కరిస్తూ కృషి చేస్తానని అన్నారు. వారితోపాటు ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి నత్తి కొర్నెల్ కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఢిల్లీలో మాజీ ఎంపిటిసి నత్తి కొర్నెల్ కు అంబేద్కర్ జాతీయ అవార్డు అందజేశారు. విరు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత అవార్డులు పొందాలని ఆశిస్తున్నాము. ఈ అవార్డ్స్ అందజేసిన బహుజన సాహిత్య అకాడమీ వారికి నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ అవార్డు పొందిన సందర్భంగా దబ్బెట రమేష్ అన్నకు , నత్తి కొర్నెల్ ను వరంగల్, హన్మకొండ , ఎస్సీ విభాగం నుండి ఇద్దరినీ శాలువలతో సన్మాన కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు,టీ ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా, జన్ను సంజీవ కళ్యాణ్ మార్గం శ్రీనివాస్ ఘనంగా సన్మానం చేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజలు ఆందోళన చెందకుండా

ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం, సర్వే నిర్వహణపై అదనపు కలెక్టర్లు, ఆర్ డి ఓ, ఎం పి డి ఓ, ఎంపి ఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లు లేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 90863 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 10594 దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వే కొనసాగుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా పంపించడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇల్లు సర్వే చెయడం జరుగుతుందనీ, ప్రజలు ఆందోళన చెందవద్దనీ, ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలనీ, ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు.

## గ్రూప్2 పరీక్ష కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



***ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :***

ములుగు మండలం జీవంతరావు పల్లి లోని తెలంగాణ మోడల్ స్కూల్ కాలేజ్ లో గల పరీక్ష కేంద్రంలోని గ్రూప్2 పరీక్ష కేంద్రమును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.టిజిపిఎస్సి నిబంధనల మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. తన సెల్ ఫోన్ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్లకు, అధికారులకు తగు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓ.ఎం.ఆర్ )పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని పరీక్ష ముగిసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి సంపత్ రావు ఉన్నారు.

# చెరుకూరు చెక్ డ్యామ్ కాలువలో అక్రమ నిర్మాణాలు తొలిగించాలి

...పోడు పట్టాలకు పంట బ్యాంక్ రుణాలు ఇప్పించాలి..

ఆశ్రమ పాఠశాలల్లో గడువు ముగిసిన ఆహార పదార్థాలను నిషేదించాలి..

ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా కు వినతిపత్రం అందించిన... ఏఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహ మూర్తి..

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త,** వివిధ శాఖల అధికారులు లోపాయి కారంగా పని చేస్తూ ఉండడంతో షెడ్యూల్ ప్రాంతం పూర్తిగా తన అస్తిత్వాన్ని కోల్పోతోంది అని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహ మూర్తి ఏటూరు నాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం వెంకటాపురం వాజేడు మండలాలకు కలిపి వెంకటాపురం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గిరిజన దర్బార్ ఏర్పాటు చేశారు. ఏటూరునాగారం ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా గిరిజన దర్బార్ నిర్వహించారు.ఏఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహ మూర్తి రెండు మండలాలకు సంబందించిన పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలు ప్రాజెక్ట్ అధికారికి ఇచ్చారు. వాజేడు మండలం చెరుకూరు గ్రామంలో వలస గిరిజనేతరుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని అన్నారు. చెరుకూరు చెక్ డ్యామ్ ప్రధాన కాలువకు అడ్డంగా వలస గిరిజనేతరులు కాలువని పూడ్చి ఇంటి నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. దీని కారణంగా రైతులకు వ్యవసాయానికి నీళ్ళు రావడం లేదన్నారు. సుమారు వంద ఎకరాలకు సాగు నీళ్ళు ఇచ్చే కాలువను పూడ్చి నిర్మాణాలు చేస్తున్నా పంచాయతీ, రెవిన్యూ అధికారులు పట్టించు కోవడం లేదని ప్రాజెక్ట్ అధికారికి ఫిర్యాదు చేశామని అన్నారు. కోరం.కనకయ్య పట్టా భూమిలో వలస గిరిజ నేతరుడు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేస్తున్నారని దీన్ని తొలిగించాలని ప్రాజెక్ట్ అధికారిని కోరినారు.ఆశ్రమ పాఠశాలల్లో అమల్లోకి వచ్చిన కొత్త మెనూ సక్రమంగా అందేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలియజేసారు. హానికరం అయిన రసాయనాలు కలిపి తయారు చేసిన బకెట్ పెరుగు పిల్లలకు పెట్టొద్దన్నారు. అందుకు బదులుగా గ్రామీణ ప్రాంతాల రైతుల నుండి పెరుగు చేకరించి విద్యార్థులకు పెట్టాలని కోరినట్లు తెలిపారు.రోగాల భారిన పడి చనిపోయిన కోళ్ల చికెన్ అనారోగ్యానికి గురైన జంతువుల మటన్ టెండర్ ఏజెన్సీ వాళ్ళు విద్యార్థులకు పెడుతున్నట్లు చిత్ర మిశ్రా కు వివరించారు. దీని కంటే గిరిజన యువతకు ఉపాధి కల్పించే విధంగా నాటు కోళ్ల ఫామ్ ఏర్పాటు చేసి మంచి మాంసాన్ని గిరిజన విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కోళ్ల నుండి కోడిగుడ్లు కూడా లభిస్తాయి అని తెలిపారు. గడువు ముగిసిన ఆహార పదార్థాల పైన నిఘా పెట్టాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఉన్నప్పటికీ బ్యాంక్ అధికారులు పంట రుణాలు ఇవ్వడం లేదని రైతులు ప్రాజెక్ట్ అధికారి ముందు తమ గోడు వెళ్ళబుచ్చారు. సింగిల్ లైన్ పరిపాలన అధికారాన్ని గిరిజన ప్రాంత రక్షణకు ఉపయోగించాలని కోరినట్లు నర్సింహామూర్తి తెలియపర్చారు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఏ ప్రభుత్వ శాఖా పని చేయడం లేదన్నారు.వాజేడు మండలంలో రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు గిరిజనేతరులతో లోపాయి కారంగా ఉంటూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని చిత్ర మిశ్రా కు ఫిర్యాదు చేశారు. వీరి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ఎస్టీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, కలిపాక ముత్తారం గిరిజన గ్రామాల పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని ఏ ఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ ప్రాజెక్ట్ అధికారిణి కోరినారు. ఈ కార్యక్రమం లో నాయకులు కుంజ మహేష్, రవి, యుగంధర్, గిరిజన రైతులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్య లను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్.గోపాల్ రావు,సిపిఓ ప్రకాష్,డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి,డిఈఓ పాణినీ, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేనీ, డిఎండిసిఎస్ఓ రాంపతి, ఎస్సి వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, డిడబ్ల్యుఓ ఇంచార్జీ శిరీష, ఎల్ డి ఎం జయ ప్రకాష్, ఇతర అధికారులు,పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ములుగు డిఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు



**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్య అన్యాఖ కార్యాలయంలో జాతీయ టిబి నియంత్రణ ప్రోగ్రాం మీద సమీక్ష సమావేశాన్ని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు నిర్వహించారు. నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను తయారు చేసి, అవి ముందస్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తెలియ జేసి, ప్రణాళికల అనుగుణంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిరంతరము టిబి నిర్ధారణ పరీక్షలు చేసి, టిబి వ్యాధిగ్రస్తుల నమోదు సంఖ్యను పెంచాలని, టిబి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. చంద్రకాంత్ ను, టీబీ సిబ్బందిని కోరారు. మరియు టిబి కేసులకు నిర్ణీత సమయంలో టీబీ మందులను సరఫరా చేసి టీబి వ్యాప్తిని అరికట్టాలని, టీబీ కేసులను పోర్టల్ నమోదు చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. విపిన్ కుమార్, జిల్లా తల్లి ఆరోగ్యము మరియు పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ .శ్రీకాంత్ , జిల్లా టిబి నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. చంద్రకాంత్ ఏ. ఎం. ఓ. దుర్గారావు, డిపిపిఎం . పుల్లూరు సమ్మయ్య ఎస్ టి ఎస్ రాజు చంద్రమౌళి రవి పరుశురాం సాంబయ్య ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

...ఆదివాసులు సాగు చేస్తున్న భూమికి హక్కు కల్పించాలి...

జి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ.



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త,** పోలీస్ అధికారులు సిఆర్పిసి 145 సెక్షన్ ఎత్తివేయాలి...కొమరం భీమ్ కాలనీ ఆదివాసుల భూ పోరాటానికి వెంకటాపురం మండల తాహశీల్దార్ కార్యాలయం ఎదుట గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రిలే నిహార దీక్షలకు శ్రీకారం చుట్టింది. కొమరం భీం కాలనీ ఆదివాసి సాగు చేస్తున్న భూమిపై సిఆర్ పి145 సెక్షన్ పెట్టి ఆదివాసి కుటుంబాలను చిన్నాభిన్న చేస్తున్నారని,ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆరోపించారు.వెంకటాపురం మండల కేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయం ఎదుట గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీం కాలనీ ఆదివాసుల పక్షాన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ దీక్ష కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దీక్షను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ. వెంకటాపురం కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో సాగు చేస్తూ జీవనం కొన సాగిస్తున్న, ఆదివాసీలు గతంలో ములుగు సబ్ కలెక్టర్ గా పని చేసిన విపీ గౌతమ్,ఆ యొక్క భూమిలో దిమ్మలు ఏర్పాటు చేసినారని తెలిపారు, మండలంలో కొంతమంది వలస గిరిజనేతరులు జీర్ణించుకోలేని పరిస్థితుల్లో అధికారులను ఒత్తిడికి గురిచేస్తూ ఆ యొక్క భూమిలో పంట వేసిన ఆదివాసీలు ఆ భూమి లోకి వెళ్లకుండా సి ఆర్ పి సి సెక్షన్ 145 విధించి ఆదివాసులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెల్లడించారు. ఏజెన్సీలో అధికారులు ఆదివాసుల హక్కుల కోసం, ఆదివాసుల సంక్షేమం కోసం పనిచేయాలని అన్నారు.అధికారులు రాజకీయ పార్టీల నాయకుల మాటలు వింటున్నారని, ఆదివాసి సమస్యలను గాలికి వదిలేస్తున్నారని, ఏజెన్సీ చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా అధికార యంత్రాంగం నడుచుకుంటుందని ఆయన ధ్వజమెత్తారు.అలాంటి అధికారులు ఏజెన్సీలో పని చేయకుండా వెళ్లిపోవాలని, అలాగే వాడగూడెం (జీ) సర్వేనెంబర్ 27 భూమిపై, వ్యక్తులపై పెట్టిన 145 సెక్షన్ వెంటనే తొలగించి,సాగు చేస్తున్న కొమరం భీమ్ కాలనీ వాసులకు భూమిపై హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్,ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్,పూనెం మునేశ్వరావు, కొమరం భీం కాలనీ వాసులు తాటి లక్ష్మణ్, ఉమేష్,శ్యామల మగ్గయ్య, రమేష్, బిమ్మయ్య, సుశీల, శాంత, సీత తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధరకు నోచుకోని పత్తి రైతులు

**దళారుల వ్యవస్థతో నష్టపోతున్న రైతులు**

**ప్రభుత్వ మద్దతు ధర రూ. 7500 ధర కాగా**

**క్వింటాలుకు రూ.6500లు మాత్రమే చెల్లిస్తున్నారు**

**ఒక్కో క్వింటాలుకు రూ. 1000 నష్టపోతున్న వైనం**

**మధ్య దళారుల వ్యవస్థను నిర్మూలించాలి**

**అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రైతు సమాఖ్య**

**రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య**



**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో పత్తి రైతులు గిట్టుబాటు ధరకు నోచుకోకపోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర స్థాయిలో నష్ట పోతున్నారని ఎంసీపీఐ యు అనుబంధ సంఘం రైతు సంఘం అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రైతు సమాఖ్య రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పత్తి రైతులకు క్వింటాలు ప్రభుత్వం రూ. 7500 లు మద్దతు ధర ప్రకటించింది. సిసిఐ కేంద్రాల ద్వారా కేటాయించబడిన జిన్నింగ్ మిల్లుల్లో పత్తి రైతులు తాము పండించిన పంటను విక్రయించి కనీస మద్దతు ధర పొందాల్సి ఉంటుంది. అయితే పత్తి రైతుల నిస్సహాయతను ఆధారంగా చేసుకొని కొంత మంది వ్యాపారులు దళారుల ద్వారా క్వింటాలు పత్తికి రూ. 6500 మాత్రమే చెల్లించి వారు మాత్రం కాటన్ జిన్నింగ్ మిల్లుల వద్ద రూ. 7500 లకు అమ్ముకొని క్వింటాలకు రూ. 1000 లు లాభం పొందు తున్నారని తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్ద దళారులు మారు పేరుతో అమ్ము కుంటున్నారు. రైతులను నష్టపరిచే దళారీ వ్యవస్థను ప్రభుత్వం నిర్మూ లించాలని, పత్తి రైతులకు మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతుల పేరున కొంత మంది దళారులు పత్తి తీసుకు వస్తే వారిని గుర్తించి పత్తి కొనుగోలు చేపట్టరాదని చంద్రయ్య తెలిపారు.

# అభివృద్ధికి దూరంగా శాంతినగర్ గ్రామం

..ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,



ఐటీడీఏ ఏర్పడి అర్ధ శతాబ్దానికి అడుగు దూరంలో ఉన్నా ఇంకా ఎన్నో గిరిజన గూడేలల్లో మౌలిక వసతుల కల్పనకు అడుగులు పడలేదు. తరాలు మారిన తమ తలరాతలు మారడం లేదనే గిరిజనుల ఆర్తనాదాలు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న శాంతినగర్ గిరిజన గూడెంలో ఉన్న సమస్యలను ఐటిడిఏ పి ఓ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి ఓత్సాహిక సామాజిక కార్యకర్త తిప్పనపల్లి రాంబాబు ముందడుగు వేశాడు. గత 20 సంవత్సరాలుగా సుమారు 100 కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్న ఈ శాంతినగర్ పల్లెలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, అంగన్వాడి స్కూల్, ఎంపీపీ ఎస్ పాఠశాల, ఆరోగ్య కేంద్రం, విద్యుత్, ప్రధాన రహదారి కానుసంధారమైన కల్వర్టలు లేక ప్రజలు అవస్థలు పడుతున్న విషయాన్ని పిఓ చిత్ర మిశ్రా కి వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు.

# విద్యుత్‌ను పొదుపు చేద్దాం

..మర్రు పాండురంగారావు

***చింతపల్లి,డిసెంబర్16,ప్రభాతవార్త:***

విద్యుత్‌ను వృధా చేయవద్దు ..ఆదా చేద్దామని తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్ల మేనేజర్ ముర్రు పాండురంగారావు అన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14నుండి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ,ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపుగా వాడాలని కోరారు.మనం విద్యుత్‌ను వృధా చేస్తే భవిష్యత్ తరాలకు అంధకారాన్ని మిగిల్చినవార మవుతామన్నారు. ఇంధన ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ప్రతి ఒక్కరికి ఇంధన పొదుపుపై అవగాహన అవసరమన్నారు. సంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి వాడకం ద్వారా 60 శాతానికి పైగా విద్యుత్ ఆదా చేయవచ్చని పిలుపు నిచ్చారు. ఇంధన పొదుపువల్ల డబ్బు ఆదా చేసుకోవచ్చని అన్నారు.ఎలక్ట్రిసిటీ ,బొగ్గు,డీజిల్,పెట్రోల్ విషయంలో ప్రత్యామ్నాయం ఆలోచించాలని ఆయన సూచించారు. అదేవిదంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం,మహిళా బృందాలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత-నూతన సాంకేతిక విజ్ఞానంపై వ్యాస రచన పోటీలు నిర్వహిస్తామని అన్నారు.పోటీల్లో ప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

## ఏటూరునాగారం వార్త

# గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయాలి

..సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్.




**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 16( ప్రభాతవార్త ).** రాష్ట్రం లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. ఏటూరునాగారం సిపిఎం కార్యాలయంలో వాసు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్నప్పటికీ లోటు బడ్జెట్ పేరుతో సంక్షేమ పథకాల అమల్లో అలసత్వం ప్రదర్శిస్తుందని అన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన అన్నారు. ఎలాంటి తరుగు లేకుండా సన్నధాన్యం కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్లు ములుగు జిల్లాలో అక్రమంగా ఐదు నుండి పది కిలోలు కోత విధిస్తున్నారని అన్నారు. ధాన్యము కోతలు విధించడం తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేకపోయినా ములుగు జిల్లాలో మాత్రం రైస్ మిల్లర్లు ప్రభుత్వం కుమ్మక్కు అయి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం కోతలపై మంత్రి సీతక్క దృష్టి సారించాలని అన్నారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని అన్నారు. అటవీ హక్కు పత్రాలపై రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, ఎండీ దావూద్, చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను, ఎండీ గపూర్, సుధాకర్, చిరంజీవి, నరసింహ చారి, దామోదర్, సౌమ్య, కృష్ణ బాబు, మల్లారెడ్డి, చిటమట రమేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్



**ములుగు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** ..బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ..బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు మరియు ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారి ఆదేశానుసరం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.,రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రేపు ఉదయం 11 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించాలని విజ్ఞప్తి ఇట్టి కార్యక్రమనికి బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ లు ఎంపీపీ లు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు మండల సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ లు అన్ని గ్రామాల అధ్యక్షులు వార్డ్ మెంబెర్స్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తప్పకుండా హాజరై కార్యక్రమని విజయవంతం చెయ్యాలని కోరుకుంటూ

# సి ఆర్ టీ నోటిఫికేషన్ లో ఆదివాసీ అభ్యర్థులుతో భర్తీ చేయాలి.

## ఐటీడిఏ ఎదుట తుడుందెబ్బ నిరసన.

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*

సిఆర్ టీ నోటిఫికేషన్ లో జనరల్ అభ్యర్థులుతో భర్తీ చేయవద్దంటూ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సోమవారం రోజున తుడుందెబ్బ,వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మా ఉద్యోగాలు మాకే కావాలంటూ, జిఓ 57 ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఉన్న అన్ని ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను అర్హత కలిగిన స్థానిక ఆదివాసీ అభ్యర్థులుతో భర్తీ చేయాలని ఐటీడిఏ ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పులశే బాలకృష్ణ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో ఇందిరమ్మ ఇంటి పథకం ఆదివాసీ నిరుపేదలకు మాత్రమే కేటాయించలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలి అన్నారు. అక్రమ వలసలు వెంటనే ఆపాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగాలు ఆదివాసీల హక్కు. ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల. రవి. ఐటీడిఏ విద్య శాఖలో ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలి అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగాలు ఆదివాసీల హక్కు. ఐటీడిఏ లో 29 శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు ఆదివాసీలకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినన్స్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. డిసెంబర్ 23 న ఏటూరునాగారం ఐటీడిఎ ఎదుట నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కి ఆదివాసీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలి. పోరాటం ద్వారానే మన హక్కులు సాధన జరుగుతాయి. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు పోడెం బాబు, పాపారావు, నాగేశ్వర్రావు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, విద్యార్థి సంఘం నాయకులు ఆలం నగేష్, ఏ టీ ఫ్. నాయకులు సంతోష్, మహిళా సంఘం నాయకులు సులోచన, శమంతకమణి, అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజల పాల్గొన్నారు.



# గోవిందాద్రి గుట్టపై అర్చకుల వర్గపోరు

**అర్చకుల పై స్థానిక కార్పొరేటర్ దాడిని ఖండించిన అర్చక బృందం**

**ఆలయ తాళాలు పగల కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**వంశపారంపర్య అర్చకులకే ఆలయంలో స్థానం కల్పించాలి**

**విలేకరుల సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి**

**ఆలయ అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి**

*డిసెంబర్ 16, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్ :*

వరంగల్ జిల్లాలో ప్రాచీన ప్రసిద్ధిగాంచిన శ్రీ గోవిందరాజస్వామి ఆలయ అర్చకుల వర్గపోరు తారా స్థాయికి చేరింది. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో దేవాలయం తో పాటు రథం వద్ద ఉన్న ఉత్సవమూర్తుల ఆలయం తలుపులను అర్చకుల్లోని ఓ వర్గం వారు బద్దలు కొట్టారు. ఈ ఘటన స్థానికంగా ఇప్పుడు చర్చనియాశంమైంది. గత కొన్ని రోజులుగా శ్రీ గోవిందరాజస్వామి ఆలయం అర్చకుల వివాదాలు రాజకీయాలతో ముడిపడుతూ అనేక మలుపులు తిరుగుతుంది. స్థానిక కార్పొరేటర్ తో కలిసి ఓ అర్చక వర్గం వారు మరో అర్చక బృందం పై దాడి చేయడం వంటి అంశాలపై ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తూ ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గత కొన్ని నెలలుగా అనారోగ్య కారణంగా స్వామివారి సేవకు దూరంగా ఉన్నప్పటికీ ఇటీవల ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా మరల నా విధులు నేను నిర్వహించేందుకు దేవదాయశాఖ ఈవో తోపాటు అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రం అందించాను. ఈ నేపథ్యంలో ఆలయంలోని శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవ మూర్తులు సహచర అర్చకులైన వరియోగుల మురళీకృష్ణ , అరుణ్ స్వామి తోపాటు వరయోగుల ప్రసాద్, వరయోగుల లక్ష్మణ స్వామి తో కలిసి శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఆలయంలో అభిషేకాన్ని నిర్వహిస్తున్నాం. దీనిని సహించలేని మరో వర్గానికి చెందిన జగన్నాథం, కిరణ్ స్వామి, జగన్నాథం రాము వీరు గుట్ట పై ఉన్న ఆలయ ముఖద్వారం తలుపుల తాళాలను పగులగొట్టి ఆలయాన్ని వారి ఆధీనంలోకి తీసుకొనే ప్రయత్నం చేయగా అర్చకుడు శ్రీనివాస స్వామి వరయోగుల శ్రీనివాస స్వామి వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు, అలాగే వరంగల్ ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు వారిని వెంటబెట్టుకుని గుట్టపైకి వెళ్లగా ఆలయములో జగన్నాథం రాము పూజలు నిర్వహిస్తున్నారు. పోలీసులు తాళాలు పగలగొట్టిన అంశంపై ఆరా తీస్తే జగన్నాథం రాము సోదరుడు అయిన జగన్నాథం కిరణ్ స్వామి ఇద్దరం ఈ తాళాలు పగలగొట్టామని ఒప్పుకోవడం జరిగిందన్నారు. తదుపరి విచారణ చేస్తున్న క్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, అతని అనుచరుడు చెమ్మాల సాగర్ గుట్ట పైకి వచ్చి విచారణ చేయుచున్న పోలీసువారికి మీతో కార్పొరేటర్ మాట్లాడుతాడని ఫోన్ ఇవ్వగా మేం ఈ అంశం పై స్థానిక కార్పొరేటర్ కు ఏమి సంబంధమని అడిగిన వెంటనే మా పై దుర్భాషలాడటం జరిగిందని తెలిపారు. గతంలో కూడా స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, సోదరుడు, గోవిందరాజస్వామి దేవాలయం దగ్గర కాలభైరవుని పూజలకు పూజారైన వరయోగుల మురళీకృష్ణ వరయోగుల ప్రసాద్ లపై అమానుషంగా దాడి చేయడం జరిగిందని వీరిపై గతంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఇటీవల దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ కు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, అతడి సోదరుడు ఆలయ అర్చకుల మధ్యలో విభేదాలు సృష్టిస్తున్నారని అకారణంగా మా పై దాడులు చేయిస్తున్నారని తక్షణమే స్థానిక కార్పొరేటర్ పై చర్య తీసుకోవాలని మంత్రికి లిఖితపూర్వకంగా లేఖ ఇవ్వడం జరిగింది. వివాదాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా పోలీసులు విచారణ చేసి గుట్ట కింద గల ఆలయంలోని ఉత్సవమూర్తులను ఆలయం తాళాలు కూడా పగలగొట్టిన కార్పొరేటర్ అనుచరులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సమావేశంలో ఆలయ అర్చక బృందం పోలీసు వారిని కోరారు. అంతేకాకుండా ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లే విధంగా స్థానిక కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ గోవిందరాజస్వామి గుట్టను ఓ సెటిల్ మెంట్ అడ్డాగా మార్చి ఎదురు చెప్పిన అర్చకుల పై దుర్భాషలాడుతూ భౌతిక దాడులకు పాల్పడుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో నేను అధికార పార్టీ కార్పొరేటర్ ను నన్ను ఎవరు ఏమి చేయలేరని అహంకారంతో మాట్లాడుతున్నాడని ఇట్టి అంశాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించి మాకు న్యాయం చేయాలని శ్రీ వరియోగుల శ్రీనివాస స్వామి అర్చక బృందం విజ్ఞప్తి చేశారు.






# అయ్యప్ప సుమాంజలి ఐదవ ఎడిషన్ పుస్తక ఆవిష్కరణ

**పాల్గొన్న గురుస్వాములు, ట్రాఫిక్ సిఐ రామక్రిష్ణ**

**జిల్లా అధ్యక్షులు గందె నవీన్ కుమార్**

*డిసెంబర్ 16, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్ :*

అయ్యప్ప సుమాంజలి పిన్న వారి వీధి వరంగల్ జిల్లా అధ్యక్షులు గందె నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవసా



నంలో అయ్యప్ప సుమాంజలి ఐదవ ఎడిషన్ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్, వరంగల్ ట్రాఫిక్ సీఐ రామక్రిష్ణ తోపాటు ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు, ఈవో రత్నాకర్ రెడ్డి, సముద్రాల సుదర్శన్చార్యులు గుమ్మడవెల్లి ఆశ్రిత్ శర్మ పోల మహేష్ గురు స్వామి, బొమ్మల గుడి చైర్మన్ కోమ్మిని రాజేందర్ గురు స్వామి అయ్యప్ప సుమాంజలి ఐదవ ఎడిషన్ చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీరాముల సురేష్ దాసరి కృష్ణ పుప్పాల శ్రీనివాస్ నూకరాజు అశోక్ శర్మ అవూరుపల్లి శ్రీకాంత్ దయ్యాల కృష్ణ చిట్యాల మధు యాద మురళీ రచర్ల జగన్ గని కిరణ్ అఖిల్ అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# గ్రూపు-2 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మాంటిసోరి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళశాలలో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో 17పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపిఎస్సీ నిబంధనల మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ఫోన్ అనుమతి లేని కారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని కలెక్టర్ పాటించారు. తన సెల్ఫోన్ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్ల పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరిండెంట్లకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులను బయటకి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 4సబ్జెక్టుల్లో గ్రూపె-2పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం, అలాగే రెండవ రోజు ఉదయం, సాయంత్రం పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మాంటిసోరి పాఠశాలలో 15రూములు ఏర్పాటు చేశామని, 360మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 190మంది హాజరయ్యారని, 170మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. బాలాజీ ఇంటిగ్రేటేడ్ టీచంగ్ స్కూల్లో 12రూములు ఏర్పాటు చేయగా 288మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 144మంది హాజరయ్యారని, 144మంది గైర్హాజరయ్యారని అలాగే భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో 12రూములు ఏర్పాటు చేయగా 288మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 116మంది హాజరయ్యారని, 172మంది గైర్హాజరు అయినల్లు తెలిపారు. కార్యక్రమంలో టిజిపిఎస్సీ పర్యవేక్షకులు, చీఫ్ సూపరిండెంట్లు, రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి పై కలెక్టర్ స్పెషల్ ఫోకస్

**ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సానిటేషన్..**

**అడ్మినిస్ట్రేషన్ తీరు పై అసహనంవైద్య సేవలపై ఆరా..**

**అదనంగా ఓ.పి కౌంటర్లు ఏర్పాటు**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*డిసెంబర్ 16, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్ :*

జిల్లాలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు సికేఎం ప్రసూతి ఆసుపత్రి ఓ వరం లాంటిదని చెప్పవచ్చు. నిరుపేద తల్లిదండ్రులకు తమ ఆడబిడ్డల ప్రసూతి ప్రసవ ఆర్థిక భారాన్ని మోసి ఎక్కువ శాతం సాధారణ ప్రసవాలు అయ్యే ఆసుపత్రి అని గుర్తింపు పొందింది. ఇప్పుడు ఇదే ఆసుపత్రి పై గత కొంతకాలంగా అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎంజీఎం తరహాలో సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి పై వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పెషల్ ఫోకస్ మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ 27వ డివిజన్ గిర్మాజీపేట లోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**వైద్య సేవలపై ఆరా రికార్డులు తనిఖీ**

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆసుప త్రిలోని ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్, పరిపాలన విభాగం, ఆంటీనేటల్ వార్డ్, లేబర్ గది, పోస్ట్ నెటల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసీ స్టోర్, కిచెన్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏవైన ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని సూపర్డెంట్ కు, వైద్యులకు పలు సలహాలు సూచనలు చేశారు.

**సానిటేషన్ మెరుగుపడాలి అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలి**

ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు 300 మంది పేషంట్లు వస్తున్న దృష్ట్యా ప్రస్తుతమున్న రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ వ్యవస్థ యొక్క పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తూనే మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వంటగదిని కలెక్టర్ స్వయంగా సందర్శించి సరుకుల నాణ్యతను, వండిన వంట పదార్థాలను పరిశీలించారు. అలాగే క్యాంటీన్ గడువు నెల క్రితమే ముగిసినప్పటికీ గడువు ఎలా పెంచారనే విషయం పై ఆరా తీయాలని అధికారులను ఆదేశించారు.

**వైద్యులు సిబ్బంది ఐడి కార్డులు ధరించాలి**

అంతేకాకుండా ముఖ్యంగా ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది అందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తో పాటు ఐ డి కార్డులు అందజేయాలన్నారు. ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రతి ఔషధం ఆస్పత్రి నుండే అందజేయాలి

పేషెంట్లకు ప్రతి ఔషధం ఆస్పత్రి నుండే అందజేయాలని బయట నుండి పేషెంట్లకు ఔషధాలు తెప్పించి నట్లయితే వైద్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫార్మసీలో అధికంగా తక్కువగా వినియోగించే ఔషధాల వివరాలు ఫార్మసిస్టును కలెక్టర్ అడిగి తెలుసుకోగా అతను సరైన వివరాలు తెలపక పోవడంతో రెండు రోజుల్లో ఫార్మసీ కి సంబంధించిన ఇండెంట్ వివరాలను పూర్తిగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో మల్టీ ప్యారా మానిటర్ ను ప్రారంభించారు.

**ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి**

ఆసుపత్రి చుట్టూ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనికిరాని వస్తువులను పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను పేరుకుపోయిన చెత్తాచెదారం ను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ముఖ్యంగా పరిసరాలలో ఎలుకల నివారణ నిమిత్తం పగుళ్ల ఏర్పడిన చోట ఎలుకలు రంధ్రాలు చేసిన చోట తక్షణమే కాంక్రీట్ వేయాలని సూచించారు.

**నివేదికను సమర్పించండి**

పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా వారి సౌకర్యార్థం కావలసిన పరికరాలు, సిబ్బంది తదితర అంశాలతో కూడిన నివేదికను ఆసుపత్రి ఉన్నతాధికారులు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వరంగల్ డిఎంహెచ్ఓ సాంబశివరావు, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ఆర్ ఎం ఓ లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సత్య జిత్ రే , ఏవో సాజిద్, డిపిఆర్ఓ అయూబ్, వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.







## ఫిర్యాదులు ఎక్కువ పరిష్కారం తక్కువ

# ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపండి

**అధికారులకు సూచించిన బల్దియా**

**కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్**

*డిసెంబర్ 16, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్ :*

ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యూఎం సి ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చిన ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా అధికారులు వెల్లడించిన ప్రకారం 1.ఇంజనీరింగ్....17 2.హెల్త్ సానిటేషన్.....06 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...04 4.టౌన్ ప్లానింగ్....31 5.మంచినీటి సరఫరా.......04 6.ఎలెక్ట్రికల్ విభాగం.....01 మొత్తం = 63 గా తెలిపారు.. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి.. సి.పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి, హెచ్ ఓ రమేష్ , ఎం హెచ్ ఓ డా.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.






# అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

**అయ్యప్ప శరణు ఘోషతో ప్రతిధ్వనించిన బీరన్నస్వామి దేవాలయం**

**అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**

*డిసెంబర్ 16, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

నగరంలోని రంగశాయిపేటలో అయ్యప్ప స్వామి గ్రామ మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. రంగసాయిపేట అయ్యప్ప సేవ పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు కొల్లూరి యోగానంద్ గురుస్వామి(23వ సారి) పర్యవేక్షణలో గ్రామ మహా పడిపూజను వైభవోపేతముగా నిర్వహించారు. స్థానిక బీరన్న స్వామి దేవాలయ ప్రాంగణంలో





సుందరంగా అలంకరించిన వేదికపై అభిషేక ప్రియుడు అయ్యప్ప స్వామిని ప్రతిష్టించి పదునెట్టాంబడి పూజను ఘనంగా నిర్వహించారు. స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. అంటూ మాలధారులు, భక్తులు శరణు ఘోషతో అయ్యప్ప స్వామి పడిపూజను కనులారా వీక్షించి తరించారు. పడిపూజకు గ్రామంలోని వందలాదిమంది అయ్యప్ప మాలధారులు, భక్తులు హాజరయ్యారు. గురుస్వాములు, వేద బ్రాహ్మణులైన వెలిదే నరసింహమూర్తి, వెలిదే ప్రదీప్ శాస్త్రీ ల మంత్రోచ్ఛారణలతో అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం కమనీయంగా కన్నుల పండగగా జరిగింది. అయ్యప్ప అభిషేకం వీక్షించిన భక్తులు, మాలాధారులు తన్మయత్వం చెందారు. వివిధ రకాల పంచామృతాలు, పండ్లతో అయ్యప్ప స్వామిని అభిషేకించారు. కొల్లూరి యోగానంద్ గురుస్వామి ఆలపించిన అయ్యప్ప కీర్తనలతో, భజనలతో బీరన్న దేవాలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు బిక్ష, భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యు లు, కర్నె రవీందర్, కత్తి ఎల్లాగౌడ్, బజ్జూరి వీరేశం, అనుమాండ్ల రమేష్, గండ్రాతి కుమార్, పాల రంజిత్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కుంట శ్రీధర్, అడుప వేణు, కంచ మల్లయ్య, సుధాకర్, దయాకర్, గురుస్వా ములు, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు విద్యుత్ ప్రమాదల పై అవగాహన సధస్సు

*కొత్తగూడ డిసెంబర్ 16 ప్రభాత వార్త :*

రైతు పొలంలో విద్యుత్ షాక్ గురికాకుండా ఉండడానికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడ సెక్షన్ కొత్తపల్లి విలేజిలో డిఈ విజయ్ కుమార్, ఏడిఈ గూడూరు కవిత లు జిల్లా అధికారి ఏడి ఆదేశాలా అనుసరం గా రైతులకు విద్యుత్ ప్రమాదాలపై పలు సూచనలు తెలియజేశారు.అదేవిధంగా కొత్తగూడ లైవ్ ఇన్స్పెక్టర్ మన్సూర్, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ లైన్మెన్లు మరియు జూనియర్ లైన్మెన్లు పొలంబాట కార్యక్రమంలో రైతులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన సదస్సు ప్రోగ్రాం ఏర్పాటుచేసి రైతులను పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్న్య చెయ్యడం జరిగిందన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సోమవారం ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని సెయింట్ మెరీస్ గ్రూప్-2 పరీక్ష కేంద్రమును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓ.ఎం.ఆర్ )పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అదేవిధంగా పరీక్ష ముగిసేంతవరకు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించి నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అని గమనించారు. గ్రూప్-2 పరీక్షకుమొత్తం 5470మంది అభ్యర్థులకు గాను సోమవారం జరిగిన ఉదయం పరీక్షకు 2893మంది హాజరు కాగా, 2577 గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 2891మంది హాజరు కాగా 2579 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరాహారదీక్షకు మాజీ ఎమ్మెల్యే రాజయ్య సంఘీభావం

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లాకలెక్టరేట్ ముందు ఏడవ రోజు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేష్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న దీక్షకు సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య బీఆర్ఎస్‌నాయకుల హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు ఐకమత్యంగా నిరసన చేస్తున్నారని, రాష్ట్రంలో ఇరవై వేల ఉద్యోగుల జీవితాలతో రేవంత్‌రెడ్డి ఆడుకుంటున్నారని, చాలీచాలని వేతనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు గడుపుతున్నారని, హైదరాబాద్‌కు వెళ్లి కేటీఆర్‌ను కలిసి అసెంబ్లీ సమావేశాలలో చర్చకు తీసుకుని వస్తామని తెలిపారు. ఇక రేవంత్‌రెడ్డి పరిస్థితి దున్నపోతుమీద నీళ్లుపోసిన చందంగా ఉందని విమర్శించారు. గురుకుల పాఠశాలలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని బీఆర్ఎస్‌వ ఆర్టీ మీ వెంబడి ఉంటుందన్నారు. ఏం సాధించారని విజయోత్సవాలు నిర్వహిస్తున్నారో చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క హామీకూడా నెరవేరలేదని, ప్రజాసమస్యలపై మాట్లాడే బీఆర్ఎస్ నాయకులు హరీష్‌రావు, కౌశిక్‌రెడ్డిలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నిర్బంధాలు, దౌర్జన్యాలతో కాలం వెళ్లదీస్తున్నారని, అసెంబ్లీ సమావేశంలో మీ సమస్యతీసుకుని పోవాలని కేటీఆర్‌కు తెలియచేస్తానని, మీ సమస్యల సాధనకోసం బీఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, బీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

## జీపీసిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

*జనగామ, డిసెంబరు16 ప్రభాతవార్త :*



జీపీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించా లని డిమాండ్‌చేస్తూ జనగామ జిల్లా సీఐటీయు నాయకులు, జీపీ సిబ్బంది జనగామ కలెక్టరేట్‌లో డీపీవోకు సోమవారం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని, కనీసం వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, జీవో నెం.60ప్రకారం పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.16,500, కారోబార్ బిల్‌కలెక్టర్‌లకు రూ.19,500లు ఇవ్వాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌లకు రూ.2,2500 చెల్లించాలని, కారోబార్‌లకు బిల్‌కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, జీవో నెం.51ను సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది, సీఐటీయు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ఎమ్మెల్యే కడియం లక్ష్యం

*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*



నియోజకవర్గంలోని ప్రతీఎకరాకు సాగునీరు అందించడమే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి లక్ష్యంఅని జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మరజోడు రాంబాబు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం ప్రతివంటకు ప్రతిగుంటకు సాగునీరు అందేవిధంగా లింగాలగణపురం, రఘునాథపల్లి మండలంలో రైతులకు దేవాదుల నీటిని అందించే పంటకాలువలను గండి పూడ్చుట, చెట్లపొదలను తొలగించుట, పూడికతీసి కాలువను శుభ్రపరచుట జరుగుతున్న కార్యక్రమాన్ని రఘునాథపల్లి మండల నాయకులతో కలిసి జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు సందర్శించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి రఘునాథపల్లి మండల పరిధిలోని జాఫర్‌గూడెం, ఖిలాషాపూర్, దాసన్నగూడెం, మాదారం గ్రామాలవరకు ఉన్న కెనాల్ కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లింగాలజగదీష్ చందర్‌రెడ్డి. జిల్లానాయకులు మేకలనరేందర్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోనాసి క్రాంతికుమార్, మార్కెట్ డైరెక్టర్లు ఎండీ బాషుమియా. బందకుమార్, పిఎసిఎస్ చైర్మన్ బీమలపాటి రవీందర్, డైరెక్టర్ కావటి భాస్కర్ యాదవ్, నాయకులు చెంచు రమేష్. గాదె మహేందర్ రెడ్డి, నీలఆగయ్య, మాజీ ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్‌రెడ్డి, నామాలబుచ్చయ్య, జీడికంటి రాజకుమార్, జిల్లాయువజన నాయకులు లోనే శ్రావణ్. వడ్లకొండ శివప్రసాద్. తాటికొండ వెంకటేష్ యాదవ్, రంగురాజు, బొమ్మెన భరత్, రొయ్యల భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 40క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*



మండలంలోని నిడిగొండ గ్రామ శివారు కుర్మగూడెం సమీపంలో టాటావాహనం ద్వారా తరలిస్తున్న రూ.1.04 లక్షల విలువైన 40క్వింటాళ్ల రేషన్ బియ్యంను పోలీసులు సోమవారం సాయంత్రం పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గొల్లగూడెం మత్రికుంటతండాకు చెందిన టాటా వాహనం డ్రైవర్ ధరావత్ హరికిరణ్ ను అదుపులోకి తీసుకుని రేషన్ బియ్యంలోడుతో ఉన్న టాటా వాహనంను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బియ్యం కొనుగోలు చేసి వాహనంలో తీసుకెళ్లమని చెప్పిన భూక్య అంజనేయులు పరారీలో ఉన్నాడు. బియ్యంను పట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు వీరయ్య, సురేష్ రేషన్ బియ్యంలోడుతో ఉన్న వాహనంను పోలీస్ స్టేషన్కు తరలించగా, ఎస్ఐ నరేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం



## నిజాయితీ చాటుకున్న జనగామ బస్‌కండక్టర్ రజిత

**- రూ.1.50లక్షలు బ్యాగ్ అందచేత**

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*



ఓ ప్రయాణీకుడు తాను ప్రయాణిస్తున్న బస్సులో డబ్బుతోకూడిన బ్యాగ్‌ను మరిచిపోవడంతో బస్‌కండక్టర్ నిజాయితీగా సదరు ప్రయాణీకుడికి అప్పగించిన సంఘటన సోమవారం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ కండక్టర్ ఎం.రజిత సోమవారం టీఎస్ 27 టి.4209 నంబరుగల బస్సు జనగామ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లుచుండగా బీబీనగర్‌కు చెందిన భూక్యరాజేష్ అనే ప్రయాణీకుడు బస్‌లో తన బ్యాగ్‌ను మరిచిపోయి ఉప్పల్‌లో దిగిపోయాడు. కొద్దిసేపటి తరువాత అతను తన టికెట్‌పై గల కండక్టర్ స్టాఫ్‌నంబర్‌తో ఆమె ఫోన్ నంబర్ తెలుసుకొని ఫోన్‌చేయగా సదరు కండక్టర్ రజిత బస్‌లోప రిశీలించి బ్యాగ్ బస్సులోనే ఉందని ప్రయాణీకుడికి తెలియచేయడమే గాక, ప్రయాణీకుడు రాజేష్‌కు జెబిఎస్‌కు వెళ్లి బస్‌స్టేషన్ మేనేజర్‌తోపాటు పోలీసుల సమక్షంలో రూ.1.50లక్షలతో ఉన్న బ్యాగ్‌ను అందచేశారు. దీంతో ప్రయాణీకుడు రాజేష్ ఆర్టీసీ సిబ్బంది నిజాయితీకి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసంఘటనపట్ల జనగామ డిపో మేనేజర్ సదరు కండక్టర్ ఎం.రజితను అభినందించారు.

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైల్వేక్వార్టర్స్‌లో సోమవారం కొయ్యడ నాగరాజు గృహంలో అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేతృత్యంలో వేదమంత్రాల మధ్య పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, కొయ్యడ మల్లేష్, కన్నెస్వామిలు, గురుస్వాములు కూరెళ్ల వేదకుమార్, పుల్యారి నరసింహులు, కుమార్, నోముల జనార్దన్, మినుకూరు వెంకటేశ్వర్లు, పేర్ని నర్సింగరావు, పేర్నిలెనిన్, కేమిడీ వీరస్వామి, బడితె రమేష్, చింతకింది సిద్దులు, సప్తగిరి స్వామి, నరేష్‌తోపాటుగా బాంజీపేట, గోవర్ధనగిరి గ్రామాలకు చెందిన స్వాములు ఈ పూజలో పాల్గొన్నారు.

## జిల్లా మహాసభను దిగ్విజయం చేయాలి

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*

ఈనెల 20న హన్మకొండ వడ్డేపల్లి లోని పల్లెరవీందర్‌రెడ్డి భవన్‌లో జరిగే మాదిగ విద్యార్థుల ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను దిగ్విజయం చేయాలని కోరుతూ జనగామ పట్టణంలోని చౌరస్తాలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించగా కరపత్రాలను ఆవిష్కరించి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంపై మంత్రి సీతక్క ప్రకటనను ఖండించిన పెద్ది

**నర్సంపేట, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**

అసెంబ్లీలో నిండు సభలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి అనుసూయ(సీతక్క) అబద్ధపు ప్రకటనలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి ఖండించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి సీతక్క అసెంబ్లీలో కొత్తగా రోడ్ల నిర్మాణాము చేయడానికి సంబంధించిన అన్ని నిధులను విడుదల చేశామని, ప్రతి గ్రామపంచాయతీతో పాటు, స్వచ్ఛభారత్ గ్రామాలు తండాలలో కొత్తగా రోడ్ల నిర్మాణం చేస్తున్నాం అని చెప్పి తప్పుడు ప్రకటన చేశారన్నారు. పక్క నియోజకవర్గంకు కూత వేటు దూరంలో ఉన్న నర్సంపేట నియోజకవర్గంలో నేను శాసన సభ్యుడిగా గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులు వందల కోట్ల రూపాయలు రద్దు చేశారు. రద్దు చేయడం, దాటవేయడం, కక్ష పూరితంగా వ్యవహరించడం మీకు కనపడడం లేదా ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయడం శోచనీయం. ఒక్కనాడు అయినా నర్సంపేటకు వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించారా... సమీక్ష చేయండి మీకే తెలుస్తుంది ఎందుకంటే పక్కనే ఉన్నారు కదా. నర్సంపేట నియోజకవర్గంలో తండాలకు, గ్రామాలకు పల్లెలకు ఇచ్చిన బీటీ, సీసీ రోడ్లతో పాటు మహిళా భవనాలతో పాటు అనేక రకాల అభివృద్ధి నిధులు గతంలోని మంజూరై ఉన్నవి, అనేక రాష్ట్ర స్థాయి ఇనిస్ట్యూషన్స్, విద్యాసంస్థలు, రిసెర్చ్ సెంటర్‌లు ఎక్కడికి అక్కడే మూలుగుతున్నవన్నారు. ఈ ప్రభుత్వానికి పట్టింపు లేదు, అసెంబ్లీలో మాట్లాడటానికి నీ పక్క నియోజకవర్గంలో జరిగేటువంటి పరిస్థితులకు ఏమాత్రం సంబంధం లేదు. ప్రభుత్వంపై పట్టు లేదు నియోజకవర్గంలో సమీక్షించే ఓపిక లేదు నర్సంపేట నియోజకవర్గానికి ఒక్కసారి అయినా వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించలేదు. మీ ఎమ్మెల్యేలు, మీ అధికార పార్టీ కాంట్రాక్టర్‌లను వాటాలు ఉన్నటువంటి ఏజెన్సీలు, పనిచేస్తేనేమో రెండు నెలలకే బిల్లులు వస్తాయి. గత ప్రభుత్వంలో



పనులు చేసినటువంటి ఒక సంవత్సరం పైబడిన వాళ్లకి సంవత్సరంన్నర దాటిన వాళ్లకి మాత్రం బిల్లులు రావు, కావాలని బిల్లులు ఆపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. బిల్లుల కోసం 10 శాతం వసూలు చేస్తున్నటువంటి మీ ప్రభుత్వ వైఖరి పట్ల అసెంబ్లీలో మీరు ఎందుకు మాట్లాడలేదు. రాష్ట్రంలో పది శాతం వసూలు లేకుండా కాంట్రాక్టర్లకు బిల్లులు రావు, మీ ప్రభుత్వానికి కప్పం కడితే రెండు నెలల్లోనే బిల్లులు ఎలా వచ్చినాయి. మీ కొత్త ప్రభుత్వం మార్పు వల్ల అభివృద్ధి ఆగిపోయింది. కొత్త నిధులు అడిగే వారు ఎవరు లేరు కానీ ఉన్న నిధులు రద్దు అయినాయి, ఉన్న వ్యవస్థ మొత్తం ఆగిపోయింది. ఇకనైనా నర్సంపేట వైపు దృష్టి పెట్టాలని అభివృద్ధి రోజు రోజుకు కుంటుపడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# తాత్కాలిక ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

**నల్లబెల్లి, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు సర్వశిక్షా అభియాన్ కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని పేర్కొని ఇప్పటి వరకు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం బాధాకరమని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ తాత్కాలిక ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామిని నెరవేర్చాలని కోరుతూ గత పది రోజులుగా భోధన భోదనేతర ఉద్యోగులు దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నారని వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చడంతో పాటు ప్రభుత్వ కొలువులో అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దీక్షలో పాల్గొన్న తాత్కాలిక ఉద్యోగులకు సంఘీభావంగా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో వారందరిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారదకు తహసీల్దార్ ద్వారా వినతిపత్రం పంపించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటు పార్లమెంట్‌లో ఇటు రాష్ట్ర అసెంబ్లీలో ఈ విషయంపై చర్చించి, పరిశీలించి సమస్య పరిష్కరించి తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జన్ను రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

**నల్లబెల్లి, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకంలో భాగంగా అర్హులైన నిరుపేదలను సర్వే ద్వారా పారదర్శకంగా గుర్తించాలని ఇందిరమ్మ ఇండ్ల జిల్లా నోడల్ అధికారి జడ్పిసీఈవో రాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం, కొండాయిల్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సర్వేను ఆయన సోమవారం పరిశీలించారు. గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు సర్వేలో పారదర్శకంగా గుర్తించి సర్వేను వేగవంతం చేయాలని ఈ నెల 31 లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వీరి వెంట స్థానిక ఎంపిడివో నర్సింహమూర్తి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా అన్నదాన ప్రసాద వితరణ

**నర్సంపేట, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**



నర్సంపేట పట్టణంలో సోమవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం ఆలయ అర్చకుల చేతుల మీదుగా మహా అన్నదాత ప్రసాద వితరణ దాతలు చింతల సాంబరెడ్డి శ్రీలత, వెన్నంపల్లి వెంకట సత్యనారాయణ శర్మ, బస్వోజు రమేష్ జ్యోతి, యజ్ఞం వీరమాంబారవీందర్, పోలబోయిన శారద జగన్మోహన్, బోడ పార్వతీ క్రాంతి దంపతుల కూతురు రిషి ప్రియా జన్మదినం మెరుగు జ్యోత్స్నా శ్రీకాంత్, వరంగల్ వైష్ణవి జ్యువెలర్స్‌లు పాల్గొనగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి విగ్రహానికి పూజలు నిర్వహించగా నామ గోత్రం ప్రదక్షిణలు చేస్తూ స్వామివారి నైవేద్యం శిరస్సుపై స్వీకరించి శరణుఘోషతో జ్యోతులు వెలిగిస్తూ నైవేద్యం సమర్పించగా మాలధర స్వాములకి భక్తులకి మహా అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, బాల్నే సర్వేషం, శ్రీరాముల శంకరయ్య, శింగిరికొండ వేణుగోపాల్‌గ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకై సర్వే

**చెన్నారావుపేట, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**



మండలం లోని ఎల్లాయిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మంజూరుకై సోమవారం ఇంటింటి సర్వే చేపట్టారు. ప్రజా పాలనలో భాగంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళు, ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వారు గ్రామంలో ఇంటింటికి వెళ్లారు. వారి ఆర్థిక ప్రస్తుతం ఉన్నటువంటి ఇండ్ల వాస్తవ పరిస్థితులు నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు వారు నేరుగా అర్హులైన వారితో చర్చించారు. ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**-కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్**

**నర్సంపేట, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**



ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో అందించడమే లక్ష్యమని 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం 19వ వార్డుకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వేను స్థానిక కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఇందిరమ్మ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, కీసరి వెంకటేశ్వర్లు, కీసరి నరేందర్, కొండి రాజేష్, కొలువుల నాని, కొలవుల శివ తదితరులు పాల్గొన్నారు.

**11వ వార్డులో....:** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ప్రజాపాలనతో భాగంగా నిరుపేదలైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకై 11వ వార్డు కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జే.శ్రీలత, కే.మాత మాజీ గ్రంథాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, వడ్డె కుమారస్వామి, తుమ్మలపల్లి సందీప్, సంగెపు శ్రీధర్, గంప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల విలీనంపై ప్రజాభిప్రాయ సేకరణ

**నెక్కొండ, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**

నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీతో పాటు మరో ఐదు గ్రామపంచాయతీలను విలీనం చేస్తూ నెక్కొండ మున్సిపాలిటీగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న దృష్ట్యా ప్రజాభిప్రాయ సేకరణకు నిర్ణయం తీసుకున్న దృష్ట్యా ప్రజాభిప్రాయ సేకరణకు ఈ ఆరు గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చేసిన సందర్భంగా నెక్కొండ, నెక్కొండతండా, పత్తిపాక గ్రామంలో తహసీల్దార్ వారి ఆధ్వర్యంలో గ్రామ ప్రత్యేక అధికారి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామ సభలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని పత్తిపాక గ్రామపంచాయతీ నూతనంగా ఏర్పడబోవు నెక్కొండ మున్సిపాలిటీలో కలుస్తున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రజలందరు ఏకగ్రీవంగా నెక్కొండ మున్సిపాలిటీలో నెక్కొండ, పత్తిపాక, నెక్కొండతండా గ్రామాలను విలీనం చేయడానికి తమ అంగీకారం తెలియజేశారు. అమీన్‌పేట, టికేతండా, గ్రామ ప్రజలు అభిప్రాయ సేకరణలో భాగంగా కొలిక్కి రానందున గ్రామ సభను వాయిదా వేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్, గిర్దావరి, నరేందర్, సెక్రటరీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి చట్ట ప్రకారం పరిష్కారానికి చొరవ చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి



ఫిర్యాదులు స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. సోమవారం నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో 16మంది బాధితులు ఫిర్యాదు చేయగా, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. రెండు రోజుల పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్(టిజిపిఎస్‌సి) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూపు-2 పరీక్షలను జిల్లాలో 17పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. రెండవ రోజు గ్రూపు-2 పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పీ సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తద్వార రెండవ రోజు కూడ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అన్నారు. పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా సహకరించారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా అదనపు ఎస్పీ, డిఎస్పీలు, సిఐలు, పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

*భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



భూపాల పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో అంగన్వాడి సెంటర్లో అక్షరా భ్యాసం, బాలా మృతం, అన్నప్రాసన కార్యక్రమాలకు 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది, అంగన్వాడీలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు పిల్లల తల్లిదండ్రులు హాజరై వారు చెప్పిన మాటలు పోషకపదార్థాలు విలువైనవి క్రమం తప్పకుండా వాడితే పిల్లల్లో మరి ధృవత్వం మానసిక ఉల్లాసం మొదలగునవి ఉంటాయి . ప్రతి పాప పోషక విలువలు ఉంటే తన ఎదుగుదలలో ఎంతో ఉత్సాహం కనబడుతుంది వాటి వలన తెలివితేటలు పెరుగుతాయి . కాబట్టి ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్లలో వాడే పదార్థాలను పిల్లలకు ఇవ్వాలని కౌన్సిలర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి డి పి ఓ మల్లీశ్వరి ,సూపర్వైజర్ సరిత పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అరుణ, తల్లిదండ్రులు, పిల్లలు హాజరయ్యారు.

## చెన్నారావుపేట ఎంపివో సస్పెన్షన్

*చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

చెన్నారావుపేట మండల పంచాయతీ అధికారి శ్రీధర్‌రాజు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఇటీవలే ఎంపివో ఎంపిడివోను దూషించడంతో పాటు పంచాయతీ కార్యదర్శులను సైతం ఇబ్బంది పెట్టిన సందర్భాలు ఉన్నాయి. దీనిపై వచ్చిన ఫిర్యాదుతో జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. విచారణలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలు నిజం కావడంతో జిల్లా కలెక్టర్ ఎంపివోను సస్పెండ్ చేశారు. ఈ మేరకు అందుకు సంబంధించిన ఉత్తర్వులు సోమవారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చినట్లు ఎంపిడివో శ్రీవాణి తెలిపారు.

## అభివృద్ధి ప్రధాతకు అభినందనల వెల్లువ!

**మొగుళ్ళపల్లిలో 108 సేవలు ప్రారంభం**

**ఎమ్మెల్యే జీఎస్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

*భూపాలపల్లి(మొగుళ్లపల్లి), డిసెంబర్ 16, ప్రభాతవార్త*



భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు మొగుళ్ళపల్లి మండల ప్రజలు అభినందనలు కురిపిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 108 సేవలకు నిర్లక్ష్యానికి గురైన మొగుళ్లపల్లి మండలం..తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పాలనలో కూడా 108 సేవలకు నోచుకోక ప్రమాదాల భారీన పడిన ప్రజలతో పాటు క్రిమిసంహారక మందులు తాగిన వారు మెరుగైన వైద్యసేవలకై పెద్దాసుపత్రికి వెళ్లడం కోసం వ్యయ ప్రయాసలను ఓర్చుకొని ఇబ్బందుల నెదుర్కొనేవారు కొందరైతే..ఆర్థిక స్తోమత లేక, 108 సేవలు అందుబాటులో లేని కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారు మరికొందరు..కాగా భూపాలపల్లి ఎమ్మెల్యేగా తొలిసారి గెలుపొందిన గండ్ర సత్యనారాయణరావు పట్టువదలని విక్రమార్కుడిలా..మొగుళ్లపల్లి మండల ప్రజలపై ఉన్న మమకారంతో..ప్రజా పాలనలో భాగంగా 108 సేవలను మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈనెల 14న భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటించిన మంత్రులతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు 108 సేవలను ప్రారంభించారు. కాగా 108 సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఎమ్మెల్యే జీఎస్ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. పేద, బీద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే గండ్ర సత్యన్న పనిచేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా నిధులను తీసుకువచ్చి భూపాలపల్లి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, పిడిసిల్ల మాజీ ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నరహరి బక్కిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మెరుగు సురేష్ గౌడ్, ఓనపాకల ప్రసాద్, మంగళపల్లి శ్రీనివాస్, బండారి కుమారస్వామి యాదవ్, పాశం పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## బేకరి యూనియన్ అధ్యక్షులుగా ఎలగందుల రాజు

*నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



నర్సంపేట డివిజన్ బేకరి యూనియన్ డివిజన్ అధ్యక్షులుగా ఎలగందుల రాజును (బేకర్స్ డన్ బేకరీ)ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గొడిశాల అనిల్(మహాలక్ష్మి బేకరీ) కోశాధికారిగా ఎండి ఆఫ్తాబ్(సోనా) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు రాజు మాట్లాడుతూ డివిజన్‌లో గల 23 బేకరీ షాపులు యూనియన్ అసోసియేషన్‌లో భాగస్వాములు అయ్యారు. వ్యాపార పరంగా యూనియన్‌లో ఎలాంటి సమస్యలు వచ్చిన తన వంతు తన సహ శక్తుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేకరీ యాజమానులు, షాకీర్, కాంతరాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

*చిట్యాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*



విద్యార్థులు క్షణికావేశానికి లోన్ కాకుండా , మానసిక ఒత్తిడిని జయించాలని జిల్లా నోడల్ కోఆర్డినేటర్ బి లక్ష్మణ్, కోఆర్డినేటర్లు రవీందర్, గంగాధరాచారి, సమ్మయ్య లు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి అధ్యక్షతన హార్ట్ ఫుల్ నెస్, లైఫ్ ఎక్స్పీరియన్స్, ప్రోటీన్షియల్ ప్రోగ్రాం సోమవారం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా నోడల్ కోఆర్డినేటర్ బి లక్ష్మణ్, జిల్లా కోఆర్డినేటర్లు హాజరై మాట్లాడారు. ధైర్యం , విశ్వాసం, రిలాక్స్ నెస్ ల పై పై జీవితం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడానికి రిలాక్స్ నెక్స్ కోసం మెడిటేషన్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. మానసిక ఒత్తిడిని జయించిన ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలతో పాటు, ఉన్నత ఆశయాలను సాధిస్తారని ప్రిన్సిపల్ శ్రీదేవి సూచించారు. దృఢ సంకల్పంతో ముందుకు వెళితే విజయం తలవంచుకు వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, అర్తులు పాల్గొన్నారు.

## ఆదాయపు పన్నుతో నష్ట పోతున్న కార్మికులు

*భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



ఆదాయ పన్ను, పేర్క్స్ భారంతో సింగరేణి కార్మికులు నష్టపోతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి కంపెటి.రాజయ్య కార్మికులతో మాట్లాడుతూ ఆదాయపు పన్ను భారంతో నష్టపోతున్న కార్మికులకు కంపెనీలో క్వార్టర్ తీసుకుంటే దాని ద్వారా క్వార్టర్ అద్దె కరెంటు, నీరు , గ్యాస్ బిల్లులతో కలిపి అదనపు ఆదాయాన్ని చూపుతూ యాజమాన్యం మరింత భారం వేస్తున్నదని, దీనివలన కార్మికుడు మరింత ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. దీనిని గుర్తించిన జాతీయ సంఘాలు అలవెన్స్ లపై ఆదాయపన్ను రద్దు చేసేలా 2011లో ఒప్పందం చేస్తే ఇప్పటివరకు గెలిచిన సంఘాలు సింగరేణిలో అమలు చేయలేదని ఆదాయపన్ను భారాన్ని తగ్గిస్తామని సిఐటియు కల్పిస్తున్న అవగాహన వలన అన్ని యూనియన్లతో పాటు అసెంబ్లీ ఎన్నికలలో అన్ని పార్టీలు హామీ ఇచ్చాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో కార్మికులకు ఈ ఒప్పందాన్ని అమలు చేసేలా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. దీనితో పాటే మారుపేర్ల వలన అనేకమంది కార్మికులు విజిలెన్స్ పెండింగ్ కేసులతో ఇబ్బంది పడుతున్నందున సమస్యకు పరిష్కారం చూపేలా అసెంబ్లీలో సరైన చర్చ చేసి కార్మిక సమస్యలు పరిష్కరించాలన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

*దుగ్గొండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల సర్వేను వేగవంతం చేయాలని జడ్పీసీఈవో రాంరెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, పోనకల్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. దరఖాస్తు పెట్టుకున్న ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. 20 రోజుల్లో సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డా,లెక్కల అరుందతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సీనియర్ అసిస్టెంట్ శత్రజ్ఞ, పంచాయతీ కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-ఇందిరమ్మ ఇళ్ల సర్వే స్పష్టంగా చేయాలి**

**-అంగన్వాడి కేంద్రాల్లో మెనూప్రకారం పౌష్టికాహారం అందించాలి**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



*మరిపెడ,డిసెంబర్16,(ప్రభాతవార్త):*

ప్రభుత్వ నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే స్పష్టంగా చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని, అంగన్వాడి కేంద్రాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను, అంగన్వాడికేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే నివేదికలను ప్రభుత్వానికి ఆన్‌లైన్ ద్వారా పంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం కచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించి రైతుల ఖాతా వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రాథమిక ఉన్నత పాఠశాలు, అంగన్వాడి కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబందిత అధికారులు, మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి, డిఈఓ ఉపేందర్, ఎంపిడిఓ విజయ, ఎంపిఓ సోంలాల్‌నాయక్, ఆర్.ఐ శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఎల్టిఆర్ కేసుల పేర్లతో బెదిరింపులకు పాల్పడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలి

*బయ్యారం,డిసెంబర్16,(ప్రభాతవార్త):*



ఏజెన్సీలో గిరిజనేతరుల ఇండ్ల నిర్మాణాలపై ఎల్టిఆర్ కేసుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు ధరావత్ నాగు కోరారు. సోమవారం మండలకేంద్రంలో లంబాడి కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనేతరుల ఇండ్లపై ఎల్టిఆర్ కేసులు వెయడంపై ఏజెన్సీ చట్టాలను సాకుగా చూపి గిరిజనేతరులను బెదిరింపులకు గురిచేయడం బాధాకరం అన్నారు. ఎవరి స్థలాల్లో వారు ఇళ్లు కట్టుకుంటుంటే కొంతమంది గిరిజన సంఘాల పేర్లతో కేసులు పెడుతూ బ్లాక్‌మెయిల్ దందాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. గత నెల రోజుల నుండి గిరిజనేతరులకు నోటీసులు పంపించి వారి పేర్లను సోషల్ మీడియాలో పెట్టడం ఎంటని ప్రశ్నించారు. గిరిజనేతరులకు ఈ ప్రాంతంలో జీవించే హక్కు లేదనడం రాజ్యాంగ విరుద్ధమని స్వాతంత్ర్యం రాకముందు గిరిజనులు, గిరిజనేతరులు అన్నదమ్ముల్లా ఉండేవారన్నారు. అక్రమ నిర్మాణాలు జరిగితే చట్టం చూసుకుంటుందని మండలంలో గిరిజనుల ముసుగులో ఎల్టిఆర్ కేసులు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. గిరిజనులు, గిరిజనేతరుల మధ్య చిచ్చు పెట్టేవారిపై అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య రవినాయక్, భూక్య నరేష్, భూక్య రాములునాయక్, భూక్య రవినాయక్, భూక్య నరేష్, బానోత్ రాజేష్, గుగులోతు నర్సింగ్, చంటి, సరిరాం, సంజీవ, చంద్రు, కిరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**

*మరిపెడ,డిసెంబర్16,(ప్రభాతవార్త):*



విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎర్పర్చుకొని ఆ లక్ష్య సాధన దిశగా కృషిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తానంచర్ల గ్రామంలో పదొవ తరగతి విద్యార్థులకు దాతలు అందించిన స్టడీమెటీరియల్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అకుంఠిత దీక్షతో కృషిచేసి ఉన్నత ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరవుతూ చాప్టర్ వైస్‌గా పరీక్షలు వ్రాయడం ద్వారా అంతపరిశీలన శక్తి పెరిగి మెరుగైన ఫలితాలు సాధిస్తారన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించి పదొవతరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేవిధంగా విద్యార్థులను తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసిజిఈ రాములు, ఎంఈవో అనితాదేవి, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కాంపల్లి పాఠశాల పదోతరగతి విద్యార్థులకు 15వేల వితరణ

*కురవి,డిసెంబర్16,(ప్రభాతవార్త):*

మండలంలోని కాంపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదొవ తరగతి విద్యార్థులకు కర్ణాటక రాష్ట్రంలో ఐజిగా పనిచేస్తున్న బానోత్ రమేష్ విద్యార్థుల స్టడీ అవర్స్, స్నాక్స్ కొరకు రూ.15వేలు విరాళంగా అందజేయగా వారి తండ్రి రామోజీ సోమవారం ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్.ఎం శ్రీలత, గ్రామ పెద్దలు రమేష్, అర్జున్‌చౌహాన్, వెంకన్న, విజయలక్ష్మి, సురేష్‌బాబు, మేరిశిల, రమేష్, శ్రీచైతన్య, రామన్న, షహీన్, వేణు, సునిల్‌కుమార్, ఉప్పలయ్య, భారతి, వరలక్ష్మి, కృష్ణయ్య, విజయ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**-గుగులోతు వెంకట్‌నాయక్**

*మహబూబాబాద్ టౌన్,డిసెంబర్16,(ప్రభాతవార్త):*



కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటిల హామీలో భాగంగా సోమవారం స్థానిక 15వ వార్డులోని ఆర్టీసీకాలనీ, వడ్డెర కాలనీ, రెడ్యానాయక్ కాలనీ, సుందరయ్యనగర్ తండాలో మున్సిపల్ అధికారులతో కలసి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించినట్లు టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటికే అమలు పరుస్తూ 500రూపాయలకే గ్యాస్, ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతుభీమా, 200యూనిట్ల ఉచిత కరెంట్, నిరుద్యోగులకు 60వేల ఉద్యోగాలు, 10లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు తదితర హామిలు అమలుపరిచామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఇల్లులేని ప్రతి కుటుంబ పెద్ద పాల్గొని తమకు ఉన్నటువంటి ఇళ్లస్థలాల పత్రాలను సర్వే అధికారులకు అందజేయాలని తద్వారా ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు ఇంచార్జ్ సంపంగి రామచంద్రు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నూరి విజయలక్ష్మి, అల్లి దుర్గేష్, పల్లపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్16,(ప్రభాతవార్త):*



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ ఎడిఏ అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని గాంధీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని విక్రయించే సమయంలో తూకంలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు ప్రభుత్వం అందించే రూ.500బోనస్‌ను పొందాలని తెలిపారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉండి టోకెన్ ఇవ్వాలని సూచించారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, ఎఈవో బాలాజీ ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం

*బయ్యారం,డిసెంబర్16,(ప్రభాతవార్త):*



కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, బయ్యారం సొసైటి డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డిలు అన్నారు. మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యల సహకారంతో మంజూరైన రూ.26వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం అన్నారు. బయ్యారం మండలంలోని కొత్తపేట ఎస్సి కాలనీకి చెందిన కడారి రాకేష్‌కు రూ.9500, గంధంపల్లి బిసి కాలనీకి చెందిన పల్లెపర్తి లక్ష్మికి రూ.16వేలు సిఎం సహాయనిధి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగావతి గోపాల్, బొమ్మకంటి రాంబాబు, బోడ సాయికృష్ణ, కొల్లిపాక రవి, పుల్లూరి బాలరాజు, ధార రఘుపతి, ఉల్లోజు సైదులు, మాచర్ల సుక్కయ్య, మరికంటి శ్రీను, గుగులోతు మహేష్ పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో పూజలో పాల్గొన్న పద్మాబాయి

*మహబూబాబాద్,డిసెంబర్16,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్‌లోని అయ్యప్ప ఆలయంలో స్వాములు గత 45రోజులు కఠోర దీక్ష చేసి ఇరుముడి కార్యక్రమంలో సేవాలాల్ సేనరాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయి హాజరైయ్యారు. శబరి వెళ్లే స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి నర్సింహనాయక్, యాకన్నస్వామి, గంట స్వామి ఉపేందర్, కత్తిస్వామి అనిల్, కన్నెస్వాములు ఉన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్రప్రభుత్వం

మరిపెడ,డిసెంబర్16,ప్రభాతవార్త: జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామాన్ని ఖూనిచేయాలని కేంద్రప్రభుత్వం యెచిస్తుందని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో సోమవారం నందిపాటి వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికలను 23పార్టీలు, 233మంది ఎంపిలు వ్యతిరేకిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడి మొండిగా వ్యవహరిస్తూ కేంద్రప్రభుత్వం బలవంతంగా బిల్లు పాస్ చేయాలని కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. 77స్వతంత్ర భారతావనిలో బిజెపి అధికారంలోకి వచ్చాక పదేండ్ల కాలంలో 100లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. దేశంలో సంపద



సృష్టించిన కార్మికులు మరోపక్క అర్ధాకలితో అలమటిస్తుంటే దేశాన్ని దోచుకున్న 382మంది పెట్టుబడిదారులకు కేంద్రప్రభుత్వం రాయితీ ఇచ్చిందని విమర్శించారు. 77సంవత్సరాల కాలంలో బిజెపి, కాంగ్రెస్ విధానాలపై ప్రజలు విసిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న కాలంలో మన దేశం మరో శ్రీలంక తరహాలో కమ్యూనిస్టులు, వామపక్ష ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎంతో దూరంలో లేవన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా పేదోడి ఇంటి కోసం 10లక్షల రూపాయలు కేటాయించి చెల్లిస్తామని ప్రకటించిన కేరళ వామపక్ష ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పినరన్ విజయన్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండగాని మధుసూదన్, బాణాల రాజన్న, జిన్న లచ్చయ్య, ఉప్పలయ్య, వెంకన్న, కామిండ్ల వెంకన్న, సైదులు, రామ్మూర్తి, మాధవి, ఉప్పలమ్మ, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

మహబూబాబాద్,డిసెంబర్16,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్–2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. రెండవ రోజు పేపర్–3 పరీక్షకు 7470మంది అభ్యర్థులకు గాను 3806మంది హాజరు కాగా 3664మంది గైర్హాజరైయ్యారు. కాగా ఉదయం 50.95శాతం హాజరైయ్యారు. మధ్యాహ్నం పేపర్–4 పరీక్షకు 7470మంది అభ్యర్థులకు గాను 3803మంది హాజరు కాగా 3667మంది గైర్హాజరైయ్యారు. మొత్తంగా 50.91శాతం సోమవారం పరీక్షకు అభ్యర్థులు హాజరైయ్యారు.

## సమాచార కమిటి సమీక్ష సమావేశం

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం మండలంలోని జల్లి గ్రామంలో సోమవారం నిర్వహించారు. జిల్లా కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్‌రెడ్డిల అధ్యక్షతన పలు అంశాలపైన చర్చించారు. వచ్చే ఏడాదిలో కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలు మండలాల వారిగా కమిటీల ఏర్పాటుపై చర్చించారు. అలాగే సమాచార హక్కు చట్టం ద్వారా అందే సేవలతో పాటు ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరుతో పాటు మరికొన్ని అంశాలపైన వారు సుదీర్ఘంగా సమీక్షలో చర్చిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి పూర్ణకుమార్, యూత్ కన్వీనర్ సాదబోయిన రాజు, న్యాయవాది, రహిమోద్దిన్, ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, పూస సుదర్శన్, నాగరాజు, జాటోతు యాకుబ్, మండల అధ్యక్షుడు చెలుకలపల్లి రాజు, గుగులోతు అమృనాయక్, అమరేందర్, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబాన్ని కించపరిస్తే ఖబడ్దార్

-చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త స్వార్థం లేకుండా దేశ ప్రజాసేవకై అంకితమైన గాంధీ కుటుంబాన్ని కించపరిచిన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై గురిజాల గ్రామానికి చెందిన జయహో గురిజాల వాట్సాప్ గ్రూపులో అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డారు. జయహో గురిజాల గ్రూపులో అసభ్యకరమైన పోస్టులు పెడుతూ ప్రజలను



ఇబ్బందులకు గురి చేస్తున్న పొదిల కుమారస్వామి అనే వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ఎస్ఐ రాజేష్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ అన్నా, చెల్లెలు అనే విషయాన్ని మరచి పోవడం సిగ్గుచేటు అన్నారు. దేశానికి అండగా నిలిచే గాంధీ కుటుంబం ప్రాణ త్యాగాలు చేసిందన్నారు. ఇప్పటికైనా వాట్సాప్ గ్రూపులో మరోసారి ఇలాంటి తప్పుడు మెసేజ్లు పెడితే గుణపాఠం తప్పదు అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మండల కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్, మండల నాయకులు బొంత శ్రీను, భూక్య సురేష్, సాంబలక్ష్మి, జీవన్ పాల్గొన్నారు.

# సమస్యల సాధనకై గొల్లకురుమలు ఏకం కావాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త దీర్ఘకాలికంగా ఉన్నటువంటి సమస్యల సాధనకై గొల్ల కురుమల ఏకం కావాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) చెన్నారావుపేట మండల కార్యదర్శి జక్క రవి అన్నారు. మండలంలోని ఖాదర్‌పేట, జల్లి, గొల్లపల్లె, చెన్నారావుపేట గ్రామాలలో ఈనెల 19న ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాని జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను గొల్లకురుమల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం



చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి మాట్లాడుతూ నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈసమావేశాలలో గొల్లకురుమల సమస్యల గురించి మాట్లాడి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు కుండే కుమారస్వామి, జక్క వెంకటేశ్వర్లు, కుండె కట్టయ్య, గుంటి కుమారస్వామి, కుండే రవి, కుక్కల రవి, కుక్కల రాజు, ఆరే మహేందర్, కుక్కల రజనీకాంత్, కుక్కల అజయ్, వడ్డే రవి, బట్టమేకల రవికుమార్, బట్టమేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలను పటిష్టం చేయాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



గ్రామస్థాయిలో ఉన్నటువంటి బిజెపి బూత్ కమిటీలను మరింత పటిష్టం చేయాలని మండల రిటర్నింగ్ అధికారి తడుక అశోక్ బిజెపి మండల అధ్యక్షుడు దుంకుదువ్వ రంజిత్‌లు అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సహాయ రిటర్నింగ్ అధికారి ఎర్ర రాజు, శక్తి కేంద్ర సహాయోగ్ మరాటి ఉప్పలయ్య సమక్షంలో బూత్ కమిటి ఎన్నికపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం బిజెపి వేగంగా వ్యాపిస్తుందన్నారు. దానికి తోడుగా బూత్ కమిటీలు సిద్ధం కావాలన్నారు. నేటి యువత అనుకూలంగా పార్టీ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. కాగా 192వ బూత్ అధ్యక్షునిగా ఈదునూరి విజయ్‌కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మడ్డి మల్లేష్, కసాని కర్ణాకర్, మామిండ్ల రాజు, బూంబత్తుల రాజు, గుండ్లపల్లి రాజు, హరీష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

దుగ్గొండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు గీతకార్మికుడు తాడిచెట్టు పైనుండి పడి కుడికాలు విరిగిన సంఘటన సోమవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీపురం గ్రామానికి చెందిన కక్కెర్ల శరత్ అనే గీతకార్మికుడు రోజువారిగా ఉదయం లేచి కాలకృత్యాలు ముగించుకొని తాటివనంకు వెళ్లాడన్నారు. తాటిచెట్టు ఎక్కి గెలగీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి క్రిందపడ్డారన్నారు. వెడమకాలు విరిగిందన్నారు. చుట్టు పక్కల వారు వచ్చి చూసే సరికి కుడికాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారన్నారు. ఈ సందర్భంగా డివిజన్ యూత్ నాయకులు బొమ్మగాని లక్ష్మీకుమార్ మాట్లాడుతూ గీత కార్మికునికి ప్రభుత్వం పదిలక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గౌడ సంఘం నాయకులు తొగరు విద్యాసాగర్, కక్కెర్ల రాంబాబు, తొగరు స్వామి, దేశినేని సదయ్య, మొగిళి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## సర్కారు దావఖానలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేసి ముందుగా బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాప్ నర్సు సబిత, జ్యోతి, ఏఎన్ఎంలు ప్రభావతి, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, సరళ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులకు మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిల ఆధ్వర్యంలో సోమవారం పంపిణి చేసారు. మండలంలోని గూడూరు, రాజనపల్లి. పొనుగోడు, గుండెంగ తదితర గ్రామాలకు చెందిన పలువురు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకోగా సిఎం సహాయనిధి నుండి ఆర్థికసాయం కొరకు ధరఖాస్తు చేసుకోగా మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ సహకారంతో వాటిని



మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. లబ్ధిదారులు చందులాల్, హచ్యా, పూల్‌సింగ్‌లతో పాటు పలువురికి రూ.2లక్షల ఆర్థికసహాయ చెక్కులను సోమవారం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, పెసరి శివ, యాదగిరి పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసంతో ఉన్నత ఫలితాలు సాధించాలి

*కేసముద్రం, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

ఎస్ఎస్‌సి విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో తమ చదువులు కొనసాగించి వచ్చే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, రాష్ట్రంలోనే జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెనుగొండ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన మాధవపెద్ది గోపాల్‌రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.15వేల విలువైన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందజేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఇఓ పాల్గొని మాట్లాడారు. అభ్యసన సామర్థ్యాలు నేర్చుకోవడంలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారు కూడా ముందు వరసలో నిలబడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు నిర్వహించి చాప్టర్



వైజ్ పరీక్షలకు ప్రతి విద్యార్థి తప్పకుండా హాజరు కావాలని కోరారు. దాతలు అందజేసిన ఆల్‌ఇన్‌వన్ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మీఓ కాలేరు యాదగిరి, ఎసిజి మందుల శ్రీరాములు, చైర్మన్ షమినాబేగం, స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగడి సెంట్టర్లో పబ్లిక్ టాయిలెట్స్ మంజురు

*కొత్తగూడ డిసెంబర్ 16 ప్రభాత వార్త :*

మండల కేంద్రం నీకి నిత్యం మండల ప్రజలు వివిధ అవసరల నిమిత్తం వచ్చి వెళుతుంటారు. మండల కేంద్రం నీకి వచ్చిన ప్రజలకు టాయిలెట్స్ వస్తే మాత్రం నరకం అనుభవంచాలసిన పరిస్థితి ముఖ్యంగా మహిళల ల పరిస్థితి మరి దారుణం చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతం లో రాష్ట్రన్ని పాలించిన పాలకులు కనీసం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించిన దాకాలలు లేవు మండల కేంద్రం నీకి వచ్చే వెళ్లే ప్రజల కనీస అవసరాలు తీర్చే విదంగా పబ్లిక్ టాయిలెట్స్ ను నిర్మాణం చేయాలనీ కొత్తగూడ జెఎల్ఎన్ వై సి యూత్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క దృష్టికి తీసుకువెళ్లారు సమస్యపై స్పందించిన మంత్రి వర్యులు దనసరి సీతక్క కూడా మండల కేంద్రానికి పబ్లిక్ టాయి లెట్స్ ని మంజూరు చేశారు సోమవారం రోజు గ్రామపంచాయతీ స్థలంలోని అంగడి స్థలం లో పబ్లిక్ టాయి లెట్స్ నిర్మాణ పనులను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రవీంద్ర ప్ర సాద్ ,కొత్త గూడ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్. పంచాయతీ సెక్రటరీ సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య , మైనార్టీ సభ్యులు ఎండీ యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు



## 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

*గంగారం డిసెంబర్ 16ప్రభాతవార్త*

ఏటూరునాగారం లో ఈ నెల 22,23,తేదీలలో జరిగే 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వేల సంవత్సరాలుగా అడవులు, కొండలను నివాసంగా ఏర్పరచుకొని ఆదివాసి తెగలు జీవనం కొనసాగిస్తున్నాయి. వీరికి ప్రత్యేక భాష,సంస్కృతి,సంప్రదాయం కలిగియున్నారు. ఆదివాసి తెగల జీవన విధానం అడవులతో ముడిపడి ఉన్నది. జీవన ఆధారమైనట్టు వంటి అడవి ప్రాంతంలోని భూ సంపద, నీటి వనరులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆదివాసులు ప్రత్యేక లక్షణాలు కలిగి ఉండడం వలన, నిజం ప్రభుత్వం, స్వతంత్రం ఏర్పడ్డ తరువాత భారత రాజ్యాంగం ఏర్పడేటప్పుడు షెడ్యూల్ తెగలుగా గుర్తించబడి, భారత రాజ్యాంగంలో 5, 6 షెడ్యూల్ లో ప్రత్యేకమైన చట్టాలను కలిగి ఉన్నారు. ఆదివాసి తెగలపై రాష్ట్ర ప్రభుత్వాలు స్వతంత్రం అనంతరం శ్రమ, ఆర్థిక, సామాజిక,రాజకీయ పీడన కొనసాగిస్తున్నాయి. భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులు, చట్టాలను గుర్తించిన ఆదివాసీ హక్కులు,చట్టాలు అమలు జరగాలని ఆదివాసి పోరాట వీరులు రాంజీ గోండు, బిర్సా ముండా, గూండా దూర్, మల్లు దొర, గంటం దొర, సోయం గంగులు పోరాటాలను ఉద్యమ స్ఫూర్తితో ఆదివాసులు మా ఊర్లో మా రాజ్యం, జల్ జంగిల్ జమీన్ కొరకు 1996 ఆగస్టు 6వ తారీకున ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందిని తుడుం దెబ్బ ఆవిర్భవమే షెడ్యూల్డ్ తెగల వర్గీకరణ కోసం ఏర్పాటు చేయబడింది. విద్య, ఉద్యోగ,రాజకీయ, ఆర్థిక, సంస్కృతిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని తుడుం దెబ్బ మొదటి నుండి ఎస్ టి వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నది. నాటి నుండి నేటి వరకు భారత రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలు కొరకు 5వ షెడ్యూల్ ప్రాంత. అటవీ సంపద, పరిరక్షణ కొరకు విద్య, ఉద్యోగ, వైద్యం, రోడ్డు సౌకర్యాలు, రాజకీయ, ఆర్థిక, సంక్షేమ పథకాల కొరకు నిరంతరం పోరాటం చేస్తున్నది. ఆదివాసి ఉద్యోగులు, ఆదివాసి విద్యార్థులు, ఆదివాసి మహిళలు, ఆదివాసి నిరుద్యోగులు, ఆదివాసి ప్రజలందరూ తుడుం దెబ్బ 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు



## నేడు చలో హైదరాబాద్ జయప్రదం చేయండి తరలిరండి

*కొత్తగూడ డిసెంబర్ 16 ప్రభాత వార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12వేల గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాదులో జరుగు మహాధర్నాలో జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రం లో జీపీ కార్మికులతో సమావేశానికి నిర్వహిచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. సంవత్సరకాలంగా ప్రజా పరిపాలన సాగించామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల మొదటి తారీకున గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. పెరిగిన జనాభా దృష్టిలో పెట్టుకొని అదనపు సిబ్బందిని నియమించి పని భారాన్ని తగ్గించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రతి కార్మికుడికి పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,రవి డిమాండ్ చేశారు. ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులకు డిమాండ్లను వినతిపత్ర రూపంలో తెలియజేశామని నేడు ప్రభుత్వం స్పందించకపోతే కార్మిక వర్గం కఠినమైన నిర్ణయం తీసుకోక తప్పదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టీ యు సి ఐ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు ప్రసంగిస్తూ మహబూబాబాద్ జిల్లా నుండి గ్రామపంచాయతీ కార్మికులు అత్యధిక సంఖ్యలో ఈ ధర్నా కు రావాలని కోరారు. ఈ సమావేశంలో బానోతూ అశోక్,మిడతపల్లి రవి, మల్యాల బిక్షపతి,చిర్రబోయిన కుమారస్వామి, చిర్రబోయినరవి,సోల్లెటి కవితచింత యాకయ్య, చింత సంజీవ.. తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.






## వైద్యుడికి ఎస్టీ కమీషన్ సభ్యుడి నివాళి

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఆయుష్‌శాఖ అధికారి డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భార్య, కుమారులు కళావతి, త్రినాథ్, భరద్వాజ్‌లతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, వాంకుడోతు మోతీలాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి సిబ్బంది వేతనాలు పెంచాలి

*కేసముద్రం, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వేతనాలు పెంచి వారి సర్వీసులు రెగ్యులర్ చేయాలని పంచాయతి ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం ఎంపిడిఓ క్రాంతికి వినతిపత్రం అందజేసారు. జిఓ నం 51ని సవరించాలని, ఎంపిడబ్ల్యు విధానం రద్దు చేయాలని, కేటగిరీ వారిగా వేతనాలు పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేసారు. బకాయి వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యలన్నింటిపై ఈనెల 17న హైదరాబాద్‌లో జెఎసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారం దిశగా సానుకూల స్పందన ప్రదర్శించని తీరుకు డిసెంబర్ 20 తర్వాత ఏరోజు నుండైనా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామన్నారు. మల్టివర్కర్స్ పేరుతో సిబ్బందితో అన్ని రకాల పనులు చేయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. బకాయి వేతనాల చెల్లింపుల కొరకు ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేసినప్పటికీ వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు.

## హాకీ స్టిక్స్ పంపిణి చేసిన నూతన దంపతులు

*కేసముద్రం, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



బర్త్‌డేలు, మ్యారేజీడేల సందం ర్భంగానే కాదు...ఏకంగా నూతనంగా పెళ్లయిన జంటలు కూడా విద్యార్థులకు వారికి అవసరమైన వాటిని బహుమతుల రూపంలో అందజేస్తూ తమ ఉనికిని చాటుకుంటున్నారు. కేసముద్రం మండల కేంద్రంలో కూడా సోమవారం ఇలాంటి సంఘటనే జరిగింది. పట్టణానికి చెందిన నూతన వధూవ రులైన పెండ్లి సాయిసాకేత్, కీర్తనల వివాహం ఈనెల 14న జరిగింది. కాగా తమ వివాహం సందర్భంగా స్థానిక హైస్కూల్‌లోని హాకీ క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రూ.8 వేల విలువైన హాకీ స్టిక్స్‌ను బహుకరించారు. తమకు క్రీడల పట్ల ఉన్న మక్కువతోనే క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తమ వివాహ వేడుక సందర్భంగా విద్యార్థులకు హాజీ స్టిక్స్ అందజేసినట్లు నూతన దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బందెల రాజు, పిడి కొమ్ము రాజేందర్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రావుల మురళి, రమేష్, వెంకటేశ్వర్లు, శివకుమార్, మధుసూధన్, శ్యాంకుమార్, గంగాధర్, సురేష్, సప్దారలీ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్,డిసెంబర్16,ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ మండలంతోపాటు కురవి, మరిపెడ మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని 11వ వార్డు భవానినగర్ కాలనీ, 16వ వార్డు రామన్నపేట కాలనీలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే నివేదికలను ప్రభుత్వానికి ఆన్‌లైన్ ద్వారా పంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం కచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించి రైతుల ఖాతా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అనంతరం పట్టణంలోని వెజ్,నాన్‌వెజ్, ఫ్రూట్, ఫ్లవర్ మార్కెట్‌ను సందర్శించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్ తదితరులు ఉన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**మహబూబాబాద్,డిసెంబర్16,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, పాఠశాల, ఫాతిమాహైస్కూల్ తదితర పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్‌రూం చేరే వరకు ఉండాలని ఎస్పి సూచించారు. జిల్లాలో మొత్తం 21పరీక్ష కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు.

# అలసత్వం వహిస్తే సహించేది లేదు

## -ఎంఈవో అనితాదేవి

**మరిపెడ,డిసెంబర్16,ప్రభాతవార్త:**



విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అలసత్వం వహిస్తే సహించేది లేదని మండల విద్యాధికారిణి గాదె అనితాదేవి అన్నారు. సోమవారం మరిపెడ జెడ్పిహెచ్ఎస్, కేజీబీవి పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు 40శాతం నిధులు పెంచి సకల సౌకర్యాలతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి బాల్నే మాణిక్యం ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్టడీమెటీరియల్, జిల్లా క్రీడలకు ప్రథమ 10116, ద్వితీయ 5116/- ఎంపికైన వారికి బహుమతులు అందించడం సంతోషకరం అన్నారు. ఈ మేరకు బాల్నె మాణిక్యాన్ని ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవి పాఠశాల ప్రిన్సిపల్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ చేస్తున్న సర్వే ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని, దరఖాస్తుదారులు సంబంధిత పత్రాలను ముందస్తుగా అందుబాటులో పెట్టుకొని సర్వేవేగవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. సర్వేకోసం భూమి యాజమాన్యపత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంతఇంటికి స్థలం ఉందా, ఉంటే దానికి సంబంధించిన ధృవపత్రాలు, అవిలేని పక్షంలో ఇంటి పన్ను రశీదులు, తెల్లరేషన్ కార్డ్ తదితర పత్రాలను పరిశీలించాలన్నారు. లబ్ధిదారుడితో పాటు ఇంటి పైకప్పు, స్థలానికి సంబంధించిన చిత్రాలను యాప్‌లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందు బాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోటీలో పాల్గొనడమే తొలి విజయం

## - జిల్లాస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :** పోటీలో పాల్గొనడమే తొలివిజయమని, విద్యకు ప్రాధాన్యత ఇస్తూనే విద్యార్థుల మానసిక, శారీరక ధృఢత్వాన్ని పెంపొందించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. జిల్లాస్థాయి పోటిల్లో భాగంగా సోమవారం స్థానిక ధర్మకంచ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండలస్థాయిలో ప్రతిభ కనబరచి జిల్లాస్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో ఇక్కడ నుండి రాష్ట్రస్థాయికి వెళ్లి సీఎంకప్ జనగామ జిల్లా కు వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు. జిల్లాలో క్రీడకారులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి కావలిసిన మౌళిక వసతులను కల్పిస్తూ స్టేడియంను వివిధ క్రీడలకు అనుగు ణంగా తీర్చిద్దిద్దామ్మన్నారు. అలాగే ప్రతి కార్యక్రమంలో క్రీడలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నామన్నారు. గెలుపు, ఓటమిలను ఆలోచించకుండా ప్రతీ పోటీలో పాల్గొనాలని, అదే తొలివిజయం అన్నారు. అనంతరం వాలిబాల్, బ్యాడ్మెంటన్, బేస్‌బాల్ క్రీడలను డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆడి ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం డీవైఎస్ఓ, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా బండ్ పనులను పూర్తి చేయండి

## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### భద్రకాళి,వడ్డేపల్లి బండ్ లలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పరిశీలన

**వరంగల్ క్రైం ప్రభాతవార్త** నిర్దేశిత గడువులోగా భద్రకాళి, వడ్డేపల్లి బండ్ లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్ లలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను సోమవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులకు తగు సూచనలు చేశారు. భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనుల పురోగతిని పరిశీలించిన కమిషనర్ ఇప్పటివరకు పూర్తయిన పనుల తో పాటు పూర్తి చేయాల్సి న పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని మిగిలిన పనులను ఈ నెల చివరి లోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం వడ్డేపల్లి బండ్ ను పరిశీలించిన కమిషనర్ పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని బండ్ పై బ్యూటిఫికేషన్ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ రవి కిరణ్ స్మార్ట్ సిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి బేస్ బాల్‌లో ప్రతిభ కనబరిచిన కావ్య

## -రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

## -హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయ బృందం



**కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి సిఎం కప్‌లో భాగంగా బేస్ బాల్ పోటీలను కాటారం మండలంలోని మేడిపల్లిలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. బేస్ బాల్ బాలికల సెలక్షన్ ట్రైల్స్‌లో కాటారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడాకారిణి ఎం.కావ్య అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడల అధికారి చిర్ర రఘు తెలిపారు. కావ్య ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమారాణి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సమ్మయ్య, పీడి విజయలక్ష్మీ, ఉపాధ్యాయుల హర్షం వ్యక్తం చేశారు.

# గుండం శివాలయంలో అయ్యప్ప స్వాములు ఘనంగా పూజలు

*కొత్తగూడ డిసెంబర్ 16 ప్రభాత వార్త :*

పాకాల అడవులలో ప్రసిద్ధి చెందిన గుండం చెరువుగట్టున క్రీస్తు షేకం 12వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించిన శైవ క్షేత్రం గుండం శివాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో సోమవారం ఆరుద్ర నక్షత్రం స్వామి జన్మ నక్షత్రం రోజున విశేషాలు అలంకరణ స్వామి వారికి విశేష హారతి కైలాసంలో పరమేశ్వరుడు గుండం శివాలయంలో ఉన్నాడని జయ జయ ద్వానాలతో జయ జయ శంకర అయ్యప్ప స్వాములు హారతి కార్యక్రమం అప్పటి కాలంలో సాంకేతిక అభివృద్ధి లేకుండా మేధాశక్తితో కాకతీయ రాజులు విశేష శైలితో మహాద్భుతంగా ఈ యొక్క శివాలయాన్ని నిర్మించారు శివాలయం పోసిన పాలు నీళ్లు సొరంగ మార్గం ద్వారా కింద



ఆత్పలింగంపై పడి గుణం చెరువులో కలుస్తున్నాయి గుండం చెరువుల స్నానం చేయడం వలన పవిత్రులు అవుతున్నారు. ఈ ప్రాచీన పురాతన శివాలయం దర్శించండి స్పర్శించండి అర్చించండి అభిషేకించండి వారికి సప్త జన్మ పుణ్యఫలం కలుగుతుంది ఈ యొక్క ఆలయం నిర్మాణానికి తమ శక్తి కొలది మీరు సంపాదించిన సంపాద ఒక వంతు సహాయం చేయండి ఇలాంటి పురాతన శివాలయానికి సహాయం చేసిన వస్తురూపమైన ధన రూపేనా ఇచ్చిన వారికి శివానుగ్రహం ఎల్లవేళలా ఉంటుంద వారి నమ్మకం

# డబుల్ రోడ్డుగా మార్చండి

**-పర్వతగిరి నుంచి రెడ్లవాడ వరకు ఆరు కిలోమీటర్ల మేర ఇరుకైన రోడ్డు**

**-ప్రమాదాలు బారిన ప్రయాణికులు, బాటసారులు**

**-ఎమ్మెల్యే నాగరాజు చొరవ చూపాలని వేడుకుంటున్న గిరిజనులు**

*పర్వతగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

మండలంలోని ఇస్లావత్ తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్లేందుకు ఆరు కిలోమీటర్ల రోడ్డు ఉంది. ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో భూక్యా తండా, ధరంసోత్ తండా, మూడు తండా, మంగలిబోడు తండా, మూడు బీచార్య తండాలు ఉన్నాయి. దశాబ్దాల పాటు అభివృద్ధికి నోచుకోని గిరిజన తండాలు అవి. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వారు గుర్తుకు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పి గెలిచిన తరువాల ఏ నాయకుడు కూడా అటువైపు కన్నెత్తి చూడరు. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత సైతం గిరిజన తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. వానొస్తే కనీసం నడిచి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో తమ తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గత బిఆర్ఎస్ పార్టీ నాయకులను కలిసి గిరిజనులు విన్నవించారు. అనేక సందర్భాల్లో ప్రజా ప్రతినిధులు కలిసి మొరపెట్టుకున్నారు. చివరికి 2018-2019 సంవత్సరంలో ప్రత్యేక అభివృద్ధి పథకం కింద గ్రామీణ రహదారుల నిర్మాణం కింద నిధులు విడుదల చేశారు. ఇందులో భాగంగా పర్వతగిరి మండలంలోని హిందూ శ్మశాన వాటిక, మూల మలుపు నుంచి ఇస్లావత్ తండా గ్రామం మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు అలాగే ఇస్లావత్ తండా నుంచి దౌలత్ గ్రామం వరకు సింగిల్ రోడ్డు మంజూరు చేసి పనులు పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు. కానీ ఇప్పుడు



రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. లో లెవెల్ కాజ్‌వే పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ జిల్లా నుంచి మహబూబాబాద్ జిల్లాకు వెళ్లేందుకు తక్కువ దూరం ఉన్న రహదారి ఇది. రేయింబవళ్లు కార్లు, ఆటోలు, లారీలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు ఈ రోడ్డు గుండా ప్రయాణం సాగిస్తున్నాయి. అయితే సింగిల్ రోడ్డు మూలంగా అనేక మంది ప్రమాదాల బారిన పడి గాయపడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా ఉండడం మూలమలుపులు తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయ్యగారి కుంట, బంజరు దొడ్డి వద్ద మూలమలుపుతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కుంట కట్ట ఇరుకుగా ఉండడం వల్ల గతంలో ఓవీఆర్‌ఏను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రోడ్ల అభివృద్ధిని, ప్రస్తుత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యే దృష్టి సారించి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డునగా మార్చేందుకు కృషి చేయాలని తండా వాసులు కోరుతున్నారు. అలాగే సంబంధిత శాఖ అధికారులు స్పందించి పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్లే రోడ్డుపై ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని గిరిజనులు వేడుకుంటున్నారు. అలాగే వరంగల్ నుంచి మహబూబాబాద్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు పాలాభిషేకం

*ఆలేరు డిసెంబర్ 16 ప్రభాతవార్త*

ఆలేరు మండల పట్టణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు గంధ మల్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించాలని దూడ సంకల్పంతో విద్యార్థులకు ఏకకాలంలో 40 మిస్ 200 కాస్మెటిక్ చార్జీలను పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మండల మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్ ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఎ ఎజాజ్ సహకారంతో పాలాభిషేకం నిర్వహించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉత్త పవన్, కాసుల భాస్కర్, పూలేపాక నితిన్ రంజిత్ పర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*తుర్కపల్లి ,డిసెంబర్ 16 ప్రభాతవార్తతుర్కపల్లి*

మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన వీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ గృహంలో పత్తిపాటి రామారావు గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గణపతి పూజ సుబ్రహ్మణ్య స్వామి పూజ అమ్మవారి పూజ అనంతరం అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు పత్తిపాటి హనుమంత రావు, తిప్పారం నగేష్, తిప్పారం బహ్మాచారి, పుట్ట ఆంజనేయులు, కట్కూరి రాజు, మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు, కురెళ్ల సందీప్, పాముల బాలకృష్ణ, వంగాల ఉదయ్, లింగాల నరసింహ, బండారి కనకరాజు, వేముల మల్లేష్, ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, తునికీ సాయి కిరణ్, గంగరబోయిన కార్తిక్, గిద్దె కరుణాకర్, జిట్టా బాలకిషన్, గిద్దె సుధాకర్, దానబోయిన బొందయ్య, గుంటి బాల మల్లేష్, కొడారి రామస్వామి, పోతరాజు కృష్ణ, కొండం మణికంఠ, గొప్ప సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆర్ అండ్ బి అధికారులను సస్పెండ్ చేయాలి

*తుర్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

ఆర్ అండ్ బి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలం జేతిరామ్ తండా నుండి సంగ్య తండా మధ్యలో వాటర్ కెనాల్ ఉందని ఆ వాటర్ కెనాల్ ను మూలమలుపు వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గతంలో 20 ఏళ్ల యువకులు ఇద్దరు చనిపోయారని అన్నారు. గతంలో రెండు, మూడు లారీలు, ఆటోలు ,స్కూటర్లు ,బైకులు పడి కాళ్లు చేతులు విరిగి పాణాలు కోల్పోయారని అన్నారు. ప్రతిరోజు స్కూల్ బస్సులు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కాబట్టి వరుస ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు అనేకసార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. అనేకసార్లు ధర్నాలు, రాస్తారోకో లు చేశామని ఎలాంటి ఫలితం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకొని మూలమలుపు వద్ద ఉన్న కెనాల్ ను మార్చాలని డిమాండ్ చేశారు.



# వెండి తెరపై నబీల్ గొప్పగా వెలుగొందాలి

*డిసెంబర్ 16, ప్రభాతవార్త బాలసముద్రం*



:స్టార్ మా టీవీ నిర్వహించిన బిగ్ బాస్ షో 8వ సిజన్‌లో టాప్ 3లో నిలిచిన ఓరుగల్లు, వడ్డేపల్లి బిడ్డ నబీల్ ను మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు అభినం దించారు. బిస్‌బాస్ షో ముగించుకొని హనుమకొండకు చేరిన నబీల్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నబీల్ యూట్యూబ్ నుంచి టీవీ ఇండస్ట్రీకి. రానున్న రోజుల్లో వెండి తెరపై సైతం రాణించగలడని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, కుసుమ లక్ష్మీ నారాయణ, జేకే, రఘు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*కొత్తగూడ డిసెంబర్ 16 ప్రభాతవార్త :*



ఈరోజు స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో తెలంగాణ ఆదర్శ గ్రామ పంచాయతీ యూనియన్ మండల సభ గుగ్గిళ్ళ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శివబాబు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మరియు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ లు హాజరై ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఎనిమిది గంటల పనిని అమలు చేయాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేసి మున్సిపల్ కార్మికుల లాగానే వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ని వెంటనే రద్దు చేయాలి. జీవో మూలంగా పంచాయతీ కార్మికులను అన్ని పనులు చేయించడం నీళ్లు వేయడం, కరెంటు పని, డ్రైవర్ సఫాయి పనులు చేపి స్తూన్నారు. కారోబార్ బిల్లు కలెక్టరులకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని చలికాలంలో కార్మికులకు రెండు చలి కోట్లు ప్రభుత్వమే ఇవ్వాలని వారుడిమాండ్ చేశారు. అనంతరం ఐ ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ కొత్తగూడ మండల నూతన కార్యవర్గాన్ని 15 మందితో ఏకాగ్రీవంగా సభ ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులు కల్తీ రమణయ్య, ఉపాధ్యక్షులు కల్తీ సుమన్ సహాయ కార్యదర్శి ఐలబోయిన నరేష్ కోశాధికారి చెన్నూరి వేణులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు కొత్తగూడ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు, గ్రామపంచాయతీ కార్మికులుఆలూరి సాంబయ్య, ముసుకు రమేష్, సారక్క, కల్తీ రమణయ్య, ఇర్ప శ్రీను, సుమన్, కవిత, స్వరూప, బిక్షపతి, భద్రయ్య, ఎస్. కె నవీన్ సాబ్, వాసం పాపయ్య, ధర్మయ్య, మురళి, అజయ్, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట ఉన్నత పాఠశాలకు తరగతి గది నిర్మించి బహుకరించిన పూర్వ విద్యార్థులు

*రాజాపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన రాజపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1977 78 ఎస్.ఎస్. సి పూర్వ విద్యార్థులు కలిసి తరగతి గదిని నిర్మించి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల ఆవరణలో గడిపి చదువుకున్న సమయంలోని పాత మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలను వదిలి 46 సంవత్సరాలు పూర్తయి విద్యాబుద్ధులు సంస్కారం క్రమశిక్షణ నేర్చుకున్న అదే పాఠశాలకు అమ వంతు సహకారం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాలకు ముందుందు మరిన్ని సేవలు సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు . 1977 78 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల నిర్మించిన తరగతి గదిని పూర్వ విద్యార్థి సందిల రాములు ప్రారంభించారు. తరగతి గదిలో అవసరమైన వసతుల ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. విద్యార్థులు ఇష్టంతో చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గురువులకు గుర్తింపు తీసుకొచ్చి లక్ష్యం సాధించుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులందరూ పూర్వ విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.